


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



నిర్మల్
16
సోమవారం 1 జనవరి 2018

ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 29.0 । కనిష్ఠం 16

కొంగొత్తగా..!



- నూతన వెలుగుల దిశగా ప్రస్థానం
- కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం
- పథకాల ఫలాలన్నీ ఈ సంవత్సరంలోనే
- స్థానిక సమరం ఈ సారే
- రాబోయే సాధారణ ఎన్నికలకు ఈ యేడు కీలకమే
- కీలక రాజకీయ ఘట్టాలకు వేదికగా నిలవబోతున్న 2018

6

రాజకీయ ఒడిదొడుకులు.. నామినేటెడ్ పదవులు.. అధికార, ప్రతిపక్షాల ఎత్తులకు పై ఎత్తులు, పోటా పోటీ సమీకరణలు.. ఓ వైపు స్థానిక సమర సన్నాహం..కొత్త సంవత్సరంలో నయా పొలిటికల్ ట్రెండ్‌ను సృష్టించనుంది. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పథకాలు పూర్తయ్యే దశలో ఉన్నందున ఆ పథకాల ఫలాలు అందరి దరికి చేరనున్నాయంటున్నారు. మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పథకం, ఆర్మూర్ నుంచి నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ వరకు రైల్వే మార్గం నిర్మాణానికి సర్వే పనులు మొదలు కాబోతుండడం, 420 కేవీ విద్యుత్ కేంద్రం పనులు పూర్తయ్యాయి, హైలెవల్ కెనాల్ పనులు చివరి దశలో ఉండడం లాంటి పరిణామాలన్నీ ఈ కొత్త సంవత్సరానికి ఊతమివ్వనున్నాయి.

(ఆంధ్రజ్యోతి, నిర్మల్)

సర్కారు పాఠశాలల తనిఖీలకు రంగం సిద్ధం!


- 'త్రీ ఆర్స్' సీసీఈ, స్కూల్ బ్యాగు ఉత్తర్వుల అమలుపై సర్కారు దృష్టి
- ఈనెల 3నుంచి రాష్ట్ర బృందాల పరిశీలన



14

ఏడాదిలోగా ప్రజలకు తాగునీరు

రాష్ట్ర దేవాదాయ, గృహనిర్మాణ, న్యాయశాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



6

మిషన్ భగీరథ పథకానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి అల్లోల, కలెక్టర్



జిల్లాలో తగ్గిన నేరాలు

- సాంకేతిక పరిజ్ఞానంతో మరింత ముందుకు
- 2017లో నేరాల అదుపు, పోలీసు సిబ్బందికి ఎప్పటికప్పుడు శిక్షణ
- ప్రజా పోలీసుగా, పారదర్శకంగా డ్యూటీ : ఇన్‌చార్జి ఎస్పీ వారియర్

3

ఆంధ్రజ్యోతి

2 సోమవారం 1 జనవరి, 2018

Y.U.V.A యువ

www.andhrajyothy.com



రాయల్ ఇన్‌ఫిల్డ్ థండర్‌బర్డ్

బైక్‌లపై కుర్రకారు క్రేజ్..

- లక్షలు పెట్టి కొంటున్న యువత
- స్టేటస్ సింబల్‌గా మారిన విదేశీ, స్వదేశీ బైకులు

కాగజ్‌నగర్ టౌన్: రోజుకో కొత్త రకం బైక్ మార్కెట్లోకి విడుదలవుతోంది. యువకులు రేటు ఎంతైనా చూడకుండా బైక్‌లను కొనుగోలు చేసి రయ్..రయ్..మంటూ షికారు చేస్తున్నారు. కాలేజీకి వెళ్లే కుర్రకారు మొదలుకొని మధ్యవయస్కుల వరకు స్టయిలిష్ బైకులపై మోజు చూపిస్తున్నారు. అధునాతన విదేశీ, స్వదేశీ మోటార్ సైకిళ్లపై సవారీ చేసేందుకు యువత ఉవ్విళ్లూరుతున్నారు. ధర ఎంతైనా సరే.. ఎలాగోలా తల్లిదండ్రులను ఒప్పించి కొనుగోలు చేస్తున్నారు. ఇందుకోసం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారు. ఒక్కో బైక్ ఖరీదు వాటి సీసీపై ఆధారపడి ఉంటుంది. కొందరు యువకులు ఈ ఖరీదైన బైక్‌లపై షికారు చేయడం స్టేటస్ సింబల్‌గా భావిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న కొని ఖరీదైన బైక్‌ల ధరలు, వాటి విశేషాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

కేటీఎం డ్యూక్..

కేటీఎం డ్యూక్ అనే విదేశీ బైక్ ప్రస్తుతం మార్కెట్‌లో అత్యంత ఆధునికంగా కనబడుతోంది. డ్యూక్ 200 సీసీ నుంచి 250 సీసీ వరకు మార్కెట్లో లభిస్తోంది. దీని ధర రూ. 1.40 లక్షల పైమాటే. కేటీఎం డ్యూక్-200 యువత కోసం ప్రత్యేకంగా తయారుచేసింది. అత్యంత స్టైలిష్‌గా ఉన్న ఈ బైక్‌పై యువకులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు.

రాయల్ ఎన్‌ఫీల్డ్..

ఒకప్పుడు రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ అంటే ప్రత్యేకంగా హోదా కలవారో లేదా హెవీ పర్సనాలిటీ ఉన్నవారో నడిపేవారు. కానీ ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనాలు లేటెస్ట్‌గా ఉండడంతో వీటిని కొనుగోలు చేసేందుకు యువకులతో పాటు, మధ్య వయస్కులు, ప్రత్యేకించి హుందాతనంగా కనిపించాలని కోరుకునే వారు ఎక్కువగా వాడుతున్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇంటి ముందు ఉంటే రాజసం ఉట్టి పడుతుందని కొనుగోలుదారులు భావిస్తున్నారు. బుల్లెట్ బండి స్టేటస్ సింబల్‌కు మారుపేరుగా నిలుస్తోంది. ఈ రాయల్ ఎన్‌ఫీల్డ్‌లో ప్రత్యేకించి ఐదు మోడల్స్‌లో లభిస్తుండగా, ఎక్కువగా క్లాసిక్, థండర్ బర్డ్‌లపై ఎక్కువ క్రేజ్ కనబడుతోంది. సీటింగ్ కెపాసిటీ ప్రకారం బుల్లెట్ 500, లేదా హిమాలయాన్‌ను ఉద్యోగులు తదితరులు ప్రాధాన్యమిస్తున్నారు. వీటిలో 350 సీసీ నుంచి 500 సీసీ వరకు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వీటి విలువ రూ. 1.3 లక్షల నుంచి 2.17 లక్షలు ఉంది.


జిక్సర్‌పై ఉన్న యువకుడు



బైక్‌ను కొనుగోలు చేసిన యువకుడు


ఆధునాతన కేటీఎం డ్యూక్ బైక్

బీఎండబ్ల్యూ బైక్

యూత్ ట్రెండ్‌గా మారుతున్న మరో సరికొత్త బైక్ బీఎండబ్ల్యూ 310-ఆర్. బీఎండబ్ల్యూ-టీవీఎస్ జాయింట్‌గా ఏరడ్డాక మార్కెట్లోకి ప్రత్యేకంగా ప్రవేశించిన ఈబైక్ ప్రస్తుతం అత్యంత స్టైలిష్‌గా ఉండి యువత హృదయాలను కొల్లగొడుతోంది. అద్భుతంగా ఉన్న బీఎండబ్ల్యూ పనితీరుతో యువకులు ఆసక్తి చూపుతున్నారు. ఖరీదు రూ. 2.25 లక్షలు.

టీవీఎస్ అకుల..

టీవీఎస్ అకుల అంటే... యమ క్రేజీగా తయారైంది. ఈ టీవీఎస్ అకుల-320 బైక్ రేసింగ్ కాన్సెప్ట్‌లో డిజైన్ చేయబడిందని అంటున్నారు. దీని కోసం యువకులు పోటీపడి కొనుగోలు చేస్తున్నారు. ఈ మధ్యనే మార్కెట్లోకి ప్రవేశించింది. దీని విలువ రూ. 2 లక్షల వరకు ఉంది.

యమహా ఎంటీవో-7

ఈ బైక్ యూత్ చేతుల్లో ఎక్కువగా కనిసిస్తోంది. పెద్ద పట్టణాల్లో రోడ్లపై ఈ బైక్ నడిపితే ఆ థ్రిల్లే వేరని యువకులు చెబుతున్నారు. 689 సీసీ ఇన్‌లైన్, రెండు సిలిండర్లు, 9000 ఆర్‌పీఎం పవర్ కలిగిన ఈ యమహా ఎంటీవో-7ను అందురు సులువుగా నడిపించవచ్చని యువకులు చెబుతున్నారు. దీని ఖరీదు కూడా రూ.1.2 లక్షలు. ధర కూడా తక్కువగా ఉండడంతో యువకులు దీన్ని ఇష్టపడుతున్నారు.

ఇటీవలనే కొనుగోలు చేశాను..



ఇటీవలే కేటీఎం డ్యూక్ కొనుగోలు చేశాను. అత్యంత సీసీ ఇంజన్ కెపాసిటీతో పాటు రేసింగ్ బైక్‌ను తలపించే ఈ కేటీఎం బైక్ అంటే నాకు చాలా ఇష్టం. రూ.1.75లక్షలతో ఈ బైక్‌ను అత్యంత ఇష్టంగా కొనుగోలు చేశాను. కాగజ్‌నగర్‌లో కేవలం ఒకే ఒక్క కేటీఎం డ్యూక్ బైక్ ఉంది. దీనిపై సవారీ చేస్తే థ్రిల్లింగ్ ఉండడంతో పాటు అత్యంత సౌకర్యవంతంగానూ ఉంటుంది.

-షాబాజ్, కాగజ్‌నగర్

ఈ-రీడింగ్‌పై యువత దృష్టి

- అంతర్జాలమే గ్రంథాలయం
- పోటీ పరీక్షలకు ఉన్న చోటే సమాచారం
- సులభతరమైన విషయ సేకరణ


అంతర్జాలంలో సమాచారం వెతుకుతున్న యువకుడు

బజార్‌హత్నూర్, డిసెంబరు 30: ఉద్యోగాలకు ప్రకటనలు రావడంతో యువత పోటీ పరీక్షల కోసం కసరత్తు మొదలు పెట్టింది. గతంలో పుస్తకాలతో కుస్తి పట్టిన యువత ఇప్పుడు అంతర్జాలాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్నది. ప్రస్థుతం ఈ-రీడింగ్‌కు ఆదరణ పెరుగుతోంది. విద్యకు సంబంధించిన ఏ సమాచారం కావాలన్నా కంప్యూటర్లు, చరవాణిలోను అంతర్జాలం ద్వారా అందు బాటులో ఉంటుంది. గతంలో విద్యార్థులు గ్రంథాలయంలో గంటల తరబడి గడిపేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. యువతరానికి అంతర్జాలమే ఓ గ్రంథాలయం అయిపోయింది. జిల్లాలో యువత అంతర్జాలం వినియోగిస్తున్న తీరుపై కథనం...

ఆదిలాబాద్ జిల్లాలో కేంద్ర గ్రంథాలయంతో కలిపి మొత్తం 83 గ్రంథాలయాలు ఉన్నాయి. ప్రస్తుతం పోటీ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు మండల కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో తమకు కావాల్సిన సమాచారాన్ని సేకరించడం కష్టతరం అవుతోంది. దీంతో వారికి అంతర్జాలం గ్రంథాలయంగా ఎంతగానో ఉపయోగపడుతుంది. చరవాణిలో అంతర్జాలం అందుబాటులో ఉండడంతో ఉన్న చోటనే కావాల్సిన సమాచారాన్ని తెలుసుకుంటున్నారు.


అంతర్జాలంలో సమాచారం వెతుకుతున్న యువకులు

యువత ఆసక్తి..

ఆదిలాబాద్, నిర్మల్, కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల నాలుగు జిల్లాల్లో 28 లక్షల జ నాభా ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం 17-39 సంవత్సరాల మధ్య గల వారు 9,87,356 మంది ఉన్నారు. వీరిలో 30శాతం మంది అంతర్జాల గ్రంథాలయంపై ఆధారపడ్డారని అంచనా. స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్లలో అంతర్జాలం ద్వారా విలువైన సమాచారాన్ని ఉన్న చోటనే పొందగల్గుతున్నారు. అంతర్జాలంలో సేకరించిన సమాచారాన్ని పుస్తకాల్లో అంశాల వారీగా నమోదు చేసుకుంటూ చదువుకుంటున్నారు. అంతర్జాలంలో విలువైన సమాచారం కోసం నిరంతరం యువత అన్వేషణ కొనసాగుతుంది. ఆధునిక పుస్తకాలు, చరిత్ర, తెలంగాణ ఆర్థిక, ఉద్యమ నేపథ్యం తదితర అంశాలు లభిస్తున్నాయని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారు చెబుతున్నారు. వివిధ పత్రికలు అంతర్జాలంలో ప్రత్యేక పత్రాలను అందుబాటులో ఉంచుతున్నాయి. ఉద్యోగ ప్రకటనలు, ఇతర సమాచారాన్ని విద్యార్థులు తెలుసుకుంటున్నారు.

యాప్స్‌తో సౌలభ్యం

చరవాణి యాప్స్ అంతర్జాలం ద్వారా ఈ-రీడింగ్‌కు ఆదరణ పెరుగుతోంది. ఈ రోజుల్లో స్మార్ట్‌ఫోన్లతో అరచేతిలో సమస్త సమాచారాన్ని తెలుసుకుంటున్నారు.

- ఈ బుక్ రీడింగ్ యాప్
- కోబో రీడింగ్ యాప్
- అల్డికో యాప్
- మెగా రీడింగ్ యాప్
- అండ్రాయిడ్ రీడింగ్ యాప్
- ఇంగ్లీష్ లర్నింగ్ యాప్
- తెలుగు సమాచారం యాప్

వెబ్‌సైట్లు

- ఆన్‌లైన్ బుక్స్.కామ్
- మీనవ చైతన్యం. బ్లాగ్‌స్పాట్. కామ్
- జగ్రాన్‌జోష్.కామ్
- యువర్‌ఎగ్జామ్ సిలబస్.ఇన్
- ఆన్‌లైన్ బుక్స్.కామ్
- తెలంగాణ ఎకానమి.కామ్

ఉన్న చోటే సమాచారం



రోజు రెండున్నర గంటల పాటు అంతర్జాలంలో సమాచారం కోసం సమయం కేటాయిస్తా. పోటీ పరీక్షలకు కావాల్సిన విలువైన సమాచారం అంతర్జాలం నుంచే పొందుతున్నా. గతంలో విషయ సమాచారం కోసం గ్రంథాలయానికి వెళ్లేవారం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కంప్యూటర్, చరవాణిల్లో అంతర్జాలాన్ని ఉపయోగించి గ్రూప్-1, 2 సిలబస్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకుంటున్నాం.

- అంగశ్రీకాంత్, బజార్‌హత్నూర్

రోజువారీగా నూతన సమాచారం



గతంలో ఏదైనా సమాచారం కావాలంటే గంటల తరబడి గ్రంథాలయంలో సమాయాన్ని వెచ్చించేవారం. ప్రస్తుతం అంతర్జాలమే సమస్తమైంది. ఏసమాచారం కావాలన్నా అంతర్జాలం చరవాణి ద్వారా లభిస్తోంది. పుస్తకాల్లో, పోటీ పరీక్షలకు సంబంధించి పూర్తి సమాచారం ఉండడం లేదు. అంతర్జాలంలో రోజువారీగా నూతన సమాచారం ఉంటుంది. అంతర్జాలాన్ని ఉపయోగించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నా.

- కొంగర్ల రాజేశ్వర్, ఇచ్చోడ

అందరి సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

» సంక్షేమ అంశాలపై దృష్టి

ఆదిలాబాద్ కలెక్టర్ డి.దివ్య, ఎస్పీ విష్ణు వారియర్

ఆదిలాబాద్‌టౌన్, డిసెంబరు 31: ఆదిలాబాద్ జిల్లాలో ఎంతో మంది నిరుపేదలు ఉన్నారని అంతేకాకుండా ఎటువంటి పరిశ్రమలు, కర్మాగారాలు లేవని అందుకు జిల్లా యంత్రాంగం సహకా రంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని ఆదిలాబాద్ కలెక్టర్ డి.దివ్య అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో 2017 సంవత్సర ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజా సంక్షేమంపై మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలో అధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తామన్నారు. దళితులకు 3 ఎకరాల భూ పంపిణీలో ఇప్పటి వరకు 653 మందికి 1762 ఎకరాల భూ పంపిణీ చేయడం జరిగిందన్నారు. అటు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న భూ ప్రక్షాళన 94 శాతం పూర్తి చేశామని తెలిపారు. అధికారుల సహకారంతో ప్రధానంగా వ్యవసాయం, ఎన్ఆర్ఈజీఎస్, ప్రజారోగ్యం, ఎడ్యూకేషన్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న మండలాలను గుర్తించామని ఉట్నూర్ డివిజన్‌లోని నార్నూర్, గాదిగూడ వంటి మరో 2 గ్రామాలలో 108 సౌకర్యం, మంచి నీరు, రోడ్డు వంటి సౌకర్యాలు మెండుగా ఉన్నాయని, ముఖ్యంగా సమాచార లోపం కూడా ప్రత్యేక సమస్యగా మారిందని తమ దృష్టికి వచ్చినచ్చిందన్నారు. ఆదివాసీలట్లు తెలిపారు. దీనిపై జిల్లా అధికారులతో ఇప్పటికే సమావేశం నిర్వహించామని తెలిపారు. మరో పక్క లంబాడాల, ఆదివాసీల మధ్య నెలకొన్న ఉద్రిక్తలను సద్దుమనిగేల సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య, ఎస్పీ విష్ణు వారియర్

● రైతు సమస్యల పరిష్కారం కోసం కిసాన్ మిత్ర..

జిల్లాలో గులాబీ రంగు పురుగుతో పాటు నకిలీ విత్తనాలు విత్తుకొని రైతులు నష్టపోయారని తమ దృష్టికి వచ్చిందన్నారు. అటు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిసిందని పేర్కొన్నారు. ఇందుకు ఆదిలాబాద్ జి ల్లాలోను త్వరలో కిసాన్ మిత్ర హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ కలెక్టర్ వెల్లడించారు.

● శాంతి భద్రతల పరిరక్షణకు కృషి..

నూతనంగా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన తాను జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామని ఆదిలాబాద్ ఎస్పీ విష్ణు ఎస్.వారియర్ అన్నారు. 2016 -17 సంవత్స రంతో పోలిస్తే కేసులు సగానికి సగం తగ్గించామన్నారు. ప్రజలతో ఎప్పటికప్పుడు మమేకమై కేసుల పరిష్కారంలో విజయం సాధించామన్నారు. పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 2016లో 2785 అన్ని రకాల కేసులు నమోదు కాగా 2017 సంవత్సరానికి 2525 కేసులకు తగ్గించామన్నారు. ఇందులో జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి, ఏఎస్పీ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.







నిర్మల్ జిల్లాలో తగ్గిన నేరాలు

» నిర్మల్ ఇన్‌చార్జీ ఎస్పీ విష్ణు వారియర్

నిర్మల్‌కల్చరల్, డిసెంబరు 31 : నిర్మల్ జిల్లాలో గత ఏడాదితో పోల్చితే శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ పురోగతి సాధించింది. 2017లో నిర్మల్ జిల్లాలో నేరాల అదుపు, శాంతి భద్రతల పరిరక్షణపై ఇంచార్జీ ఎస్పీ విష్ణు వారియర్ సమావేశంలో ఆదివారం మాట్లాడారు. మొత్తం 2350 కే సులు నమోదయ్యాయి. యుఐ కేసులు 943, పీటీ కేసులు 3716 దొంగతనాలు 60, సాధారణ దొంగతనాలు 83, కిడ్నాప్ 12, అత్యాచారం 21, హత్య 11, అల్లర్ల కేసులు 10, మోసం కేసులు 61 కేసులు నమోదయ్యాయి. ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ కేసులు 13, మహిళలపై నేరాల కేసులు 231, 174 పీసీ క్రైం కేసులు, 249 గ్రేవ్ కేసులు 12 నమోదు చేశారు. దేశీదారు మద్యం కింద 48, గుడుంబా 88, గుట్కా 147, రోడ్డు ప్రమాదాలు 327, అదృశ్యం కేసులు 137 నమోదయ్యాయి. గొలుసుల అపహరణ కేసులు 16 నమోదు కాగా రెండు పరిష్కరించాం. షీ టీంల ద్వారా 4 కే సులు, 33 కేజీల గుడుంబాను స్వాధీనం చేసుకోగా 120 గంజాయి మొక్కలు సీజ్ చేసి పది మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే అక్రమ ఇసుక రవాణా రెండు కేసులు, మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం 50,412 కేసులు, ఇతర 416 కేసులు నమోదయ్యాయి. ఒక మహిళ నక్సలైట్ లొంగిపోగా మిగిలిన వాటిలో గత సంవత్సరం కంటే తక్కువ నమోదయ్యాయి. సీసీ కెమెరాల ఏర్పాటు పటిష్ట పోలీసు విభాగం, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలు చేసి ప్రజలకు పారదర్శకమైన పాలన అందిస్తామని వెల్లడించారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కోరతామన్నారు. మహిళలకు అన్ని విధాలుగా రక్షణ కల్పించి అండగా ఉంటామన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి నేర నియంత్రణలో కీలకంగా వ్యవహరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎస్పీ దక్షిణమూర్తి, డీఎస్పీ మనోహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న పోలీసు పికెటింగ్

» చలిలో పోలీసుల పహారా

ఇంద్రవెల్లి, డిసెంబర్ 31: ఏజెన్సీలో నెలకొన్న ఉద్రిక్తల పరిస్థి తుల నేపథ్యంలో ఇప్పటికీ పోలీసు పికెటింగ్ కొనసాగుతోంది. ఆదిలా బాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ప్రధాన్‌గూడ, అమర వీ రుల స్థూపం, ముత్నూర్, దనోరాలతోపాటు గుర్తించిన మారుమూల గ్రామాల్లో సైతం పోలీసులు, ప్రత్యేక బలగాలు పహారా కాస్తున్నాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పో లీసులు రాత్రి గ స్తీ తిరుగుతున్నారు. ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా నిజామాబాద్, హైదరాబాద్, మహబుబ్‌నగర్, కరీంనగర్, వరంగల్ సుదూర ప్రాం తాల నుంచి ప్రత్యేక బలగాలు మోహరించాయి. రాత్రులు పహారా కాస్తున్న పోలీసు సిబ్బంది వనుకుతున్న చలిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో మంటలను కాచుకుంటున్నారు.

మనస్థాపంతో మహిళ మృతి

పెంబి, డిసెంబరు 31: నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని ఇటిక్యాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుమ్మెన గ్రామానికి చెందిన రోడ్ల లక్ష్మీ ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై సంజీవ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం భర్త తాగుడుకు బానిసైయ్యాడు. దీంతో ఆమె మనస్థాపానికి లోనైంది. తన పత్తి పొలంలో పురుగుల మందు తాగింది. మృతురాలికి ముగ్గురు కుమారులున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



మృతి చెందిన రోడ్లలక్ష్మీ

జిన్నింగ్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం



కాలిపోయిన యంత్ర పరికరాలు

భైంసా, డిసెంబరు31 : నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని కృష్ణ కాటన్ కంపెనీలో ఆదివారం ఉదయం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఫ్యా క్టరీలోని జిన్నింగ్ విభాగంలో పత్తి జిన్నింగ్ ప్రక్రియ జరుగుతుండగా మెకానికల్ స్పార్క్ సమస్య ఏర్పడి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘ టనలో జిన్నింగ్ మిల్లులోని బెల్ట్‌తో యంత్ర పరికరాలు దెబ్బతినగా కొద్ది మేర పత్తి నిల్వలు దగ్ధమయ్యాయి. ప్రమాదాన్ని స్వల్ప వ్యవధిలోనే ఫ్యాక్టరీ నిర్వాహణ సిబ్బంది గుర్తించి అందుబాటులో ఉన్న నీటితో మంటలను ఆర్పివేసే చర్యలు చేపట్టారు. సంబంధిత ప్రమాద సమాచారాన్ని అగ్నిమాపక శాఖాధికారులకు అందించారు. దీంతో ఫైర్ ఆఫీసర్ చరణ్ కుమార్ హుట హుటిన అగ్నిమాపక వాహనంతో ఘటన స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

ముథోల్, డిసెంబరు 31: మండలకేంద్రంలో ఆదివారం ఎస్‌ఐ రాజు ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ద్విచక్ర వాహనదారులు విధిగ హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించని వారికి అలాగే సంబంధిత పత్రాలు లేనివారికి జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలను నడపరాదని సూచించారు. ప్రతీఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.



పత్రాలను పరిశీలిస్తున్న ఎస్‌ఐ

కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి..

- సరికొత్త సందడి
- కోటి ఆశలతో స్వాగతం
- అంబరాన్నంటిన సంబురాలు

భైంసా, డిసెంబరు 31: న్యూ ఇయర్ వేడుకలు జిల్లా అంతటా ఘనంగా జరిగాయి. ప్రజలంతా కోటి ఆశలు, శత కోటి ఆకాంక్షలతో కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పిల్లలు, పెద్దలు రోడ్డు మీదకు వచ్చి కేరింతలు కొట్టారు. కేక్‌లు, మిఠాయిలు, స్వీట్లు పంచుకున్నారు. స్నేహితులు, కుటుంబసభ్యులతో కలిసి విందులు చేసుకున్నారు.


న్యూ ఇయర్ వేడుకల్లో యువతుల కేరింతలు

కోటి ఆశలు, కొంగొత్త ఆకాంక్షలతో నిర్మల్ జిల్లా ప్రజలు కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంతో పాటు భైంసా, ఖానాపూర్, బాసర, ముథోల్, కడెం తదితర ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత సంవత్సరానికి ముగింపు పలికి, కొత్త సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఆదివారం ఉదయం నుంచే సన్నాహాలు చేసుకోవడం కనిపించింది. కొత్త సంవత్సరం వేడుకల కోసం హోటళ్లు, లాడ్జీలు, ఫంక్షన్‌హాల్‌లు, ఫ్యామిలీ దాబాలను విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. కొనుగోలుదారులతో బేకరీలు, స్వీట్ షాపులు, మాంస విక్రయ కేంద్రాలు, వైన్స్‌లు సందడిగా మారాయి. పలువురు తమ మిత్రులు, సహచర ఉద్యోగులతో కలిసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలకగా, మరి కొందరు తమ కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. పర్యాటకుల తాకిడితో కడెం హరితారిసార్ట్స్, భక్తులతో బాసర అమ్మవారి క్షేత్రం కళకళలాడింది. కొత్త సంవత్సరం సోమవారం రావడంతో ఆదివారం సాయంత్రం నుంచే బాసరకు సందర్శకులు తమ కుటుంబసభ్యులతో తరలివచ్చి ఎలాంటి కష్టాలు ఎదురవకుండా ఆశీర్వదించాలని ప్రార్థిస్తూ కొత్త సంవత్సరంలో అడుగుపెట్టే సమయంలో పలువురు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరం వేడుకల్లో ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి ఆంక్షలు విధించారు. పోలీసులు సాయంత్రం నుంచే వాహనాల తనిఖీ చేపట్టారు. జిల్లాలో ప్రధానమైన పట్టణాలతో పాటు మండలకేంద్రాల్లోనూ పోలీసుల తనిఖీలు కొనసాగాయి. కొత్త ఏడాది వేడుకల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు సమీక్షించారు. అర్ధరాత్రి తరువాత రోడ్లపై తిరిగే వారిని పోలీసులు సముదాయించి కట్టడి చేశారు.


భైంసాలో 2018 అంకెల ఆకారంలో వేదం తపోవన్ విద్యార్థుల ప్రదర్శన

కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టిన సమయంలో ఉత్సాహంతో ఉరకలేస్తున్న యువతను నచ్చచెప్పి పోలీసు అధికారులు నియంత్రించారు. యువకులు వాహనాలపై వేగంగా వెళుతూ జెండాలతో విష్ యూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ తమలోని ఉత్సాహం వ్యక్తం చేశారు. ఒకరికొకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు మిఠాయిలు పంపిణీచేసుకుని నోళ్లను తీపి చేసుకున్నారు. పాత సంవత్సరం ముగింపు రోజు ఆదివారం రావడంతో అధిక శాతం యువత మరింత ఎంజాయ్ చేశారు.

ఇంటర్వ్యూ

అన్ని గ్రామాల్లో భూ ప్రక్షాళన కార్యక్రమం పూర్తి చేశాం


శ్రీకాంత్, తహసీల్దార్, కుభీర్

ఆంధ్రజ్యోతి: మండలంలోని ఎన్ని గ్రామాల్లో భూ ప్రక్షాళన పూర్తి చేశారు?

అధికారి: మండలంలో మొత్తం 38 రెవెన్యూ గ్రామాలున్నాయి. ఇప్పటి వరకు మొత్తం గ్రామాల్లో పూర్తిచేశాం. 28,280 సర్వే నెంబర్లలో తప్పిదాలను సరిచేశాం.

ఆంధ్రజ్యోతి: సకాలంలో సర్వే పూర్తికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు?

అధికారి: వీఆర్వోలు, ఆర్ఐలు, డీటీలు, రెవెన్యూ సిబ్బందితో మూడు గ్రూపులుగా ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి ఐదు రోజుల పాటు సమయాన్ని కేటాయించాం.

ఆంధ్రజ్యోతి: అధికారులు గ్రామాల్లో ఎలాంటి సమస్యలను పరిష్కరించారు?

అధికారి: రైతుల పట్టాపాసు పుస్తకాలు తీసుకుని వారిపేరు ఆన్‌లైన్‌లో నమోదు ఉందా? లేదా? సర్వే, పట్టానెంబర్లు తప్పుగా నమోదు ఉన్నాయా? వంటి సమస్యలను అక్కడే పరిష్కరించి రైతుల సంతకాలను తీసుకోవడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: భూ ప్రక్షాళనలో పరిష్కారం కాని సమస్యలు ఏవి?

అధికారి: కోర్టు కేసులు, వివాదాలు, కుటుంబ తగాదాలు ఉన్న భూముల సమస్యలు పరిష్కరించలేదు. అలాంటి భూముల ను(బి) కేటగిరిగా గుర్తించాం.

ఆంధ్రజ్యోతి: భూ సర్వే వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశారా?

అధికారి: సర్వే వివరాలు ఆన్‌లైన్ చేసేందుకు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశాం. వీలైనంత తొందరలో ఆన్‌లైన్ చేసేందుకు కృషి చేస్తున్నాం. **- కుభీర్**

'ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి'

భైంసారూరల్, డిసెంబరు 31: ఇంటికో ఇంకుతను నిర్మించుకుంటే భూగర్భ జలాలు వృద్ధి చెంది నీటి సమస్య తలెత్తదని ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు అవగాహన కల్పించారు. ఆదివారం మండలంలోని ఎగ్గాంలో మూడవ రోజుకు చేరిన ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిభిరంలో విద్యార్థులు ఇంటింటా తిరిగి అవగాహన కల్పించారు. కొంత మంది ఇళ్ల ముందు విద్యార్థులు ఇంకుడు గుంతలు తవ్వి నిర్మాణాలు చేపట్టిన వాటిని ఉపయోగించే తీరుపై వివరించారు. ఇంట్లో అవసరాల కోసం వాడగ వ్యర్థపు నీటిని అందులోకి పంపడం ద్వారా నీటి ఆవిరి కాకుండా భూమిలో ఇంకి భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. వీటితో పాటు ఇంటికో మరుగుదొడ్డిని నిర్మాణపు ఆవశ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సల్ల శ్రీనివాస్, పండిగ శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.


ఇంకుడు గుంతను తవ్విన విద్యార్థులు

జోరుగా కేకుల విక్రయాలు

భైంసా, డిసెంబరు 31: న్యూ ఇయర్, పుట్టిన రోజు, పెళ్లిరోజు, సందర్భం ఏదైనా కేకు తప్పనిసరి. అందుకే నూతన సంవత్సర వేడుకల కోసం పట్టణాల్లోని బేకరీల్లో నిర్వాహకులు కేకులను సిద్ధం చేస్తున్నారు. ఈ కేకులు ఆకట్టుకునే ఆకృతుల్లో కనువిందు చేస్తున్నాయి. పట్టణం నుంచి పల్లె వరకూ పాకిన కేక్ కల్చర్‌పై ప్రత్యేక కథనం..



జిల్లాలోని నిర్మల్, భైంసా పట్టణాల్లోని పలు స్వీటు షాపుల్లో, బేకరిల్లో వివిధ ఆకృతుల్లో అందరినీ ఆకట్టుకునే విధంగా కేకులను తయారుచేస్తున్నారు. నిర్వాహకులు అన్ని రకాల కేకులను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

● ఆర్డర్ ఇస్తే అరగంటలో..

ఒకప్పుడు కేకులు కొనుగోలు చేయాలంటే కనీసం రెండు, మూడు రోజుల ముందు బేకరీలో ఆర్డర్ చేయాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. కేవలం అరగంటలోనే మనకు నచ్చిన ఫ్లేవర్‌లో కేకులు తయారేచేసి ఇస్తున్నారు. కిలో కేకు ధర రూ.250 నుంచి రూ.500 లకు పైగా పలుకుతోంది.

● తయారీ ఇలా..

కేక్ తయారు చేయాలంటే కిలో చక్కెర, జెల్, కిలో మైదాపిండి, కిలో సన్‌ఫ్లవర్ రిఫైన్డ్ ఆయిల్, వెనీలా పౌడర్, ఒక ట్రే గుడ్డు, మిల్క్, పౌడర్, కస్టర్డ్ పౌడర్, పైనాపిల్, ఆరెంజ్, వెనీలా, బెడ్‌క్రీం అవసరమవుతాయి. వీటిని కలిపి 45 నిమిషాల పాటు బేకింగ్ చేస్తే కేక్ తయారవుతుంది.

● ప్రత్యేక దినాల్లో వెయ్యికి పైగా కేకులు అమ్ముతాం

- సత్యం, ఎస్ఎన్ఆర్ బేకరీ యజమాని



నూతన సంవత్సరం, క్రిస్మస్, ప్రముఖుల జన్మదిన వేడుకల సందర్భంగా కేక్‌ల విక్రయాలు జోరుగా ఉంటాయి. ఇలాంటి ప్రత్యేక దినాల్లో చిన్నవి, పెద్దవి కలిపి రెండు వేల కేకులు అమ్ముడుపోతాయి. ఇప్పుడు ప్రతి కార్యక్రమానికి కేకులను తీసుకెళ్తున్నారు. దీంతో డిమాండ్ పెరిగింది. వినియోగదారులకు నచ్చిన రీతిలో అరగంటలో వారు కోరుకున్న డిజైన్లలో తయారుచేసి ఇస్తున్నాం.

● ప్రతి శుభకార్యానికి కేక్

- కె.వంశీకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్



ఇంట్లో జరిగే వివిధ కార్యక్రమాల్లో కేక్ కట్ చేయడం సర్వసాధారణంగా మారింది. వేడుకలల్లో కేక్ కట్ చేసే సమయం, సందర్భం అందరినీ ఒక చోట కలుపుతుంది. కేకుల ధరలు ఒకప్పుడు రూ.100 వరకు ఉండగా, ప్రస్తుతం ధర రెట్టింపైంది.

వెంకన్న ఆలయంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

భైంసా, డిసెంబరు 31: పట్టణంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తి పారవశ్యానికి ప్రతీకగా నిలిచే ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గత నెల 16న ప్రారంభమైన ఉత్సవాలు ఈ నెల 14న జరిగే గోదాదేవి కళ్యాణ వేడుకలతో ముగియనున్నాయి. వేడుకలలో భాగంగా ఆలయంలో ప్రతిరోజు వేకువజాము వేళల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆలయ పండితులు చక్రవర్తుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో తమిళ పాశురాల పఠనం, తిరుప్పావై ప్రవచనాల కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. వివిధ కాలనీలకు చెందిన భక్తులతో పాటు అయ్యప్పదీక్షదారులు వేడుకలకు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. ఆదివారం ఆలయ పండితుడు చక్రవర్తుల సంతోష్ కుమార్ తిరుప్పావై ప్రవచనాలలో భాగంగా పలు పాశురాలను ప్రవచించారు. వేడుకలలో భాగంగా వచ్చె ఈ నెల 8న సహస్ర దీపాలంకరణ సేవ, 14న గోదాదేవి కల్యాణం కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు వెల్లడించారు.


ప్రవచిస్తున్న ఆలయ పండితుడు

'పీఎఫ్ వివరాలన్నీ ఒకే విధంగా ఉండాలి'

భైంసా, డిసెంబరు 31: పీఎఫ్ కలిగి ఉన్న వారి పేరు పుట్టిన తేదీ, ఆధార్‌కార్డు, పీఎఫ్ కార్డుల్లో వివరాలన్నీ ఎంత మాత్రం తేడా లేకుండా ఒకే విధంగా ఉండాలని పీఎఫ్ వినియోగదారుల సంఘం భైంసా డివిజన్ అధ్యక్షుడు జాదవ్‌పుండలి రావ్ పేర్కొన్నారు. పీఎఫ్ యూనివర్సల్ అకౌంట్ నెంబర్‌కు ఆధార్‌కార్డును విధిగా అనుసంధానం చేసుకోవాలని సూచించారు. చిన్నపాటి తేడా ఉన్నా వెంటనే సవరించుకోవాలని తెలిపారు. ఇంటిపేరు. పుట్టిన తేదీ, తదితర వివరాలు ఆధార్‌లో, పీఎఫ్‌లో ఒకే మాదిరిగా ఉంటేనే పీఎఫ్ నెంబరుకు ఆధార్ కార్డు అనుసంధానం అవుతుందన్నారు. లేని పక్షంలో అనుసంధానం కాబోదని వెల్లడించారు.రాబోయే రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు గాను మార్చి 31 వరకు ఆధార్‌కార్డుకు అనుసంధానం చేసుకోవాలన్నారు. నిర్ణీత గడువులోగా అనుసంధానం ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు జేఆర్‌ఎం హై స్కూల్ వద్ద ఉన్న భవిష్యనిధి సంయోగభారతి, సెల్ నెంబరు 9490204424కు సంప్రదించాలని తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం : బీజేపీ నాయకులు

కుభీర్, డిసెంబరు 31: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండంపెల్లి శివలింగం అన్నారు. ఆదివారం మండలంలోని పార్డీ(బి) గ్రామంలో సర్వజనిక్ క్రికెట్ టౌర్నమెంటును సర్పంచ్ మల్లన్న, ఎంపీటీసీ కానోబా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టోర్నీలో 30టీంలు పాల్గొన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూం రాజేశ్వర్, యకినొద్దిన్ రాజన్న, జరి మహేష్ తదితరులున్నారు.

శ్రీమహాలక్ష్మీ పొదుపు కార్యవర్గం ఎన్నిక

భైంసా, డిసెంబరు 31: పట్టణ పరిధిలోని శ్రీమహాలక్ష్మీ పొదుపు సంఘం కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లుగా సంఘం ప్రతినిధులు వెల్లడించారు. అధ్యక్షుడిగా జాదవ్‌పుండలిక్‌రావ్, ఉపాధ్యక్షులుగా అరవింద్‌రావ్, ప్రధాన కార్యదర్శిగా తోట రాజేశ్వర్, సహ కార్యదర్శి రుక్మిణి, కోశాధికారిగా ఎ. సాయినాథ్, సభ్యులుగా సంతోష్, మహ్మద్ అజారుద్దిన్, పి. లక్ష్మన్, ఎన్నికయ్యారు.

మామడ ఎస్సైకి సీఐగా పదోన్నతి


మల్లేష్, ఎస్సై

మామడ, డిసెంబరు 31: మామడ మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మల్లేష్‌కు సీఐగా పదోన్నతి లభించింది. ఆదిలాబాద్ స్పెషల్ బ్రాంచ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతిగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎస్సై మల్లేష్ మూడు సంవత్సరాలుగా మామడ మండలంలో విధులు నిర్వర్తిస్తున్నాడు.

‘వైకుంఠధామ’ బిల్లు చెల్లింపుల్లో జాప్యమేల?

- నిర్మించిన వాటికి బిల్లుల చెల్లింపుల్లో అధికారుల నిర్లక్ష్యం


నిలాయిపేట్‌లో నిర్మాణం పూర్తైనా బిల్లురాని వైకుంఠధామం ఇదే..

నిర్మల్‌రూరల్, డిసెంబర్ 31: ఉపాధి హామీ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైకుంఠధామ నిర్మాణాలు అభాసు పాలవుతున్నాయి. నిర్మల్ మండలంలోని 19 గ్రామాలకు గానూ ఆరు గ్రామాల్లో మినహా మిగతా అన్ని గ్రామాల్లో వైకుంఠధామాల నిర్మాణాలకు భూమిపూ జ చేసారు. కానీ వాటి నిర్మాణాలను మాత్రం మొదలు పెట్టలేదు. నిధుల మంజూరులో కూడా జ్యాప్యం జరుగుతోంది. నిలాయిపేట్ గ్రామంలో వైకుంఠధామం నిర్మాణం పూర్తయినా బిల్లులు రాకపోవడంతో నిర్మించిన కాంట్రాక్టర్‌లు ఆందోళన గురవుతున్నారు. వైకుంఠధామాలను నిర్మిస్తే బిల్లులు వస్తాయోలేవోనని కొందరు కాంట్రాక్టర్లు నిర్మాణాలను చేపట్టడానికి ముందుకు రావడం లేదు. వైకుంఠధామ నిర్మాణంలో జిల్లాలో మూడోస్థానంలో నిలిచిన నిర్మల్ మండలం బిల్లుల చెల్లింపులో చివరి స్థానంలో నిలుస్తోంది. మండలంలో ప్రప్రథమంగా పూర్తైన వైకుంఠధామానికి ఇప్పటి వరకూ బిల్లులు రాలేదు. ఈ బిల్లుల విషయమై ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇకనైనా అధికారులు స్పందించి వైకుంఠధామాలను నిర్మించిన వెంటనే బిల్లులను మంజూరు చేయాలని, ప్రతీ గ్రామాల్లో నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్‌లు, ప్రజలు కోరుతున్నారు.

బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం



నిలాయిపేట్ గ్రామంలో వైకుంఠధామ నిర్మాణాన్ని పూర్తి చేశాం. ఇప్పటి వరకూ బిల్లు మంజూరు కాలేదు. దీంతో తీవ్ర ఇబ్బంది ఎదురవుతోంది. అధికారులు స్పందించి త్వరగా బిల్లులు మంజూరయ్యేలా చర్యలు తీసుకొవాలి.

- గాండ్ల విలాస్, సర్పంచ్, నిలాయిపేట్

స్పందన సంస్థతో
దివ్యాంగులకు ఉచిత సేవలు

కడెం, డిసెంబరు 31: మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బొడ్డు గంగన్నను తెలంగాణ దివ్యాంగుల సాధన సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. డిసెంబర్ 30న హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సంబురాల్లో భాగంగా గంగన్నను సత్కరించారు. స్పందన స్వచ్ఛంద సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉచిత సేవలు అందిస్తున్నందుకు గాను ఆయనను సత్కరించినట్లు తెలంగాణ వికలాంగుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బండ జగన్, కిరణ్; గౌరవ అధ్యక్షుడు సట్టి సాయన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భోయరాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొరిటికల్‌లో మండల స్థాయి క్రీడలు

మామడ, డిసెంబర్ 31: మామడ మండల కేంద్రంలో మార గంగారెడ్డి, పొట్కూరి చిన్న గంగారెడ్డిల జ్ఞాపకార్థం మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఉపసర్పంచ్ మారనర్సారెడ్డి, పీఎసిఎస్ చైర్మన్ ఏలేటీ చిన్నలింగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్, క్యారమ్, చెస్, రంగోలి పోటీలుంటాయన్నారు. ఇతర వివరాలకు 9110339169, 9010721385, 9676301352, 9848262400 నంబర్‌లను సంప్రదించాలని వారు తెలిపారు. క్రీడాకారులు పేర్లను జనవరి ఏడులోగా నమోదు చేసుకోవాలన్నారు.

అయ్యప్ప స్వాములకు సన్మానం


స్వాములను సన్మానిస్తున్న లక్కడి జగన్‌మోహన్ రెడ్డి

నిర్మల్‌కల్చరల్, డిసెంబరు 31: దిగ్విజయంగా ఏడో సారి శబరిమలైకు పాదయాత్ర చేసి ముగించుకొని వచ్చిన అయ్యప్ప స్వాములకు సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షుడు లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి సన్మానించారు. పాదయాత్ర చేసిన వారిలో జి.శ్రీనివాస్, ఆడప నవీన్, సురేష్ గౌడ్, ఎల్లయ్య, సాయి చరణ్, సూర్య తదితరులున్నారు.

సోన్, డిసెంబరు 31: మండలంలోని శ్రీ కడ్తాల్ ధర్మాశాస్త్ర ఆలయ గురుస్వామిని ఆదివారం పాకాల రాంచంధర్ స్వాముల బృందం సన్మానించారు. మండల పూజను విజయవంతం నిర్వహించారని అయ్యప్ప స్వాములు గురుస్వామిని కొనియాడారు.

కన్నుల పండువగా పడిపూజ


పడిపూజలో మంత్రి అల్లోల

నిర్మల్‌కల్చరల్, డిసెంబరు 31: అయ్యప్ప స్వామి పడి పూజను ఆదివారం బాగులవాడ కౌన్సిలర్ అయ్యన్న గారి రాజేందర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ అప్పాలగణేష్ చక్రవర్తి, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం అర్ధరాత్రి వరకు హరిహరక్షేత్రంలో నిర్వహించిన పడి పూజకు కృష్ణ గోదావరి జలాల రాష్ట్ర కన్వీనర్ రావులరాంనాథ్ కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఆలయ గురుస్వామి చెనిగారపు చిన్నయ్య, వేణుగోపాల్‌రెడ్డి, మూర్తి, రాము, మురళీ అభిషేకాలు నిర్వహించి అయ్యప్ప గీతాలను ఆలపించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సోన్, డిసెంబరు 31: సోన్ మండల కేంద్రానికి చెందిన జాగృతి యూత్ అధ్యక్షుడు జగన్ అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకున్నాడు. ఆయనను ఆదివారం టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ మండల పార్టీ కన్వీనర్ మోహినొద్దిన్, గడ్డం మహేశ్‌లున్నారు.

గౌడ కులస్థుల సంక్షేమానికి సీఎం కృషి హర్షనీయం


సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న గౌడ సంఘం నాయకులు

ఖానాపూర్, డిసెంబరు 31: రాష్ట్రంలోని గౌడ కులస్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయడం హర్షనీయమని గౌడ సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని ఎన్‌టీఆర్ చౌక్‌లోని సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. సీఎం కేసీఆర్ చెట్టు పన్ను రద్దు, రూ. 2లక్షల ప్రమాద ఎక్స్‌గ్రేషియో పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో ఎంతోమంది గీత కార్మికులకు గొప్ప వరమన్నారు. మంత్రులు పద్మారావు, హరీష్‌రావు, ఎంపీ బూర నర్సాగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు లింబాగౌడ్, నాయకులు తిరుపతి గౌడ్, గుగ్గిళ్ల రాజేందర్ గౌడ్, చిన్న నర్సాగౌడ్, శైఖర్ గౌడ్, రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

‘రైతు సహకార సంఘంలో సభ్యత్వం తీసుకోవాలి’


వార్షిక సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి

లక్ష్మణచాంద, డిసెంబరు 31: రైతు సహకార పరపతి, పొదుపు సంఘాలను ఏర్పాటు చేసిన సంవత్సరం కాలంలోనే వివిధ కార్యక్రమాలు చేపడుతూ అభివృద్ధి దిశలో పయనించడం ఆనందంగా ఉందని లక్ష్మణచాంద రైతు సహకార పరపతి, పొదుపు సంఘ మండల చైర్మన్ సురకంటి ఎల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎస్‌వీజీ డిగ్రీ కళాశాలలో సంఘ వార్షిక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. 2016 లో ఏర్పాటు చేసిన ఈ సంఘంలో ఇప్పటి వరకూ 670 మందికి పైగా రైతులు సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. సంవత్సరం కాలంలోనే 1.75 కోట్ల టర్నోవర్‌తో ఎరువులు, విత్తనాలను రైతులకు అందించినట్లు పేర్కొన్నారు. సంఘానికి సంబంధించిన వార్షిక నివేదికను రైతుల సమక్షంలో చదివి వినిపించారు. ఈ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ సంఘం ద్వారా భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.నారాయణ, మాజీ సర్పంచ్‌రాంరెడ్డి, ఎంపీటీసీలు ప్రభాకర్, గంగయ్య, డైరెక్టర్ అడ్వాల రమేష్, ఓస రవి, ఆనంద్, ముత్యంరెడ్డి, భూమన్న తదితరులున్నారు.

గంగపుత్రుల ఉదారత

ఖానాపూర్, డిసెంబరు 31: మండలంలోని శ్రీరాంనగర్‌లోని సుభాష్ చంద్రకళ దంపతుల కుమారుడు సాయిశివ పోలియో వ్యాధితో బాధపడుతున్నాడు. పద్మవతి నగర్‌లోని ఎడ్ల భూమేష్ సుజాత దంపతుల కూతురు కావేరికి గుండెలో రంధ్రం పడింది. ఇరు కుటుంబాలకు ఇంద్రానగర్ కాలనీకి చెందిన గంగపుత్ర సేవా సమితి సభ్యులు రూ.5వేల చొప్పున సాయం అందించారు. తమ వంతు సహాయం అందించామని, వారిని ఆదకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు సురేష్, రాజేందర్, సంతోష్, రమేష్, తదితరులున్నారు.

‘ప్రైమరీ తరగతులను బలపర్చాలి’

కడెం, డిసెంబర్ 31: ఇంగ్లీష్ మీడియంలోని ఎల్‌కేజీ, యూకేజీ తరగతులలాగ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైమరీ తరగతులను ప్రారంభించి, వాటిని బలపర్చి పేద విద్యార్థులను ఆదుకోవాలని రాధకృష్ణ సత్యసాయి ట్రస్ట్ వెల్ఫేర్ సొసైటీ స్థాపకుడు పెంచాల సత్తన్న ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతుల వల్ల ప్రభుత్వ విద్యా వ్యవస్థపై వేటు పడే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి పేద విద్యార్థులకు న్యాయం చేసేలా ప్రభుత్వ పాఠశాల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని కోరారు.

ఇంటర్వ్యూ

ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నింబంధనలను పాటించాలి


చంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ

ఆంధ్రజ్యోతి: నిర్మల్ జిల్లాలో ట్రాఫిక్ సమస్యను ఎలా అధిగమనిస్తున్నారు?

అధికారి: నిర్మల్ జిల్లా కేంద్రం కావడంతో ట్రాఫిక్ విఫరీతంగా పెరిగిపోయింది. బస్టాండ్, మంచిర్యాల చౌరస్తాలో ట్రాఫిక్ ఎక్కువగా ఉంది. పెట్రోలింగ్ నిర్వహించి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రోడ్డు నిబంధనలు పాటించని వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి: ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నాం. మితిమీరిన వేగంతో ప్రయాణించడం, స్పోర్ట్స్ బైక్ వాడడం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం, మద్యం తాగి వాహనాలు నడపడంలాంటివి చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: పట్టణంలో వాహనదారులు హెల్మెట్ వాడకుండా వాహనాలు నడుపుతున్నారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి: ద్విచక్ర వాహనదారులు హెల్మేట్, సీటు బెల్ట్ ధరించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. మితిమీరిన వేగంతో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులపై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటున్నాం.

- నిర్మల్‌రూరల్, డిసెంబర్ 31

అవీఇవీ..


శబరిమలైకి బయలుదేరి వెళ్తున్న అయ్యప్ప స్వాములు

శబరిమలైకి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

ముథోల్, డిసెంబరు 31 : మండలంలోని గన్నోర గ్రామానికి చెందిన 20 మంది అయ్యప్ప స్వాములు ఆదివారం శబరిమలైకి బయలుదేరి వెళ్ళారు. ఉదయం పోతన్న యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో గన్నోర పల్లె హనుమాన్ దేవాలయంలో మాలధారణ చేసిన స్వాములందరికీ ఇరుముళ్ళ కట్టారు. అనంతరం స్వాములు ప్రత్యేకవాహనంలో శబరిమలైకి బయలుదేరి వెళ్లారు. స్వాములుకు గ్రామస్థులు భాజాభజంత్రీలతో సాగనంపారు.

రేపు మండలకేంద్రానికి ఎమ్మెల్యే రాక

ముథోల్, డిసెంబరు 31: మండలకేంద్రమైన ముథోల్‌కు పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన కోసం ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి జనవరి 2వ తేదీన ముథోల్‌కు రానున్నట్లు భైంసా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఉబేదుల్లాఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ నాయకులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

144 సెక్షన్ పొడగింపు

మామడ, డిసెంబరు 31: మామడ మండలంలోని అన్ని గ్రామాల్లో 144 సెక్షన్‌ను మంగళవారం వరకు పొడగిస్తున్నట్లు మామడ ఎస్ఐ మల్లేష్ తెలిపారు. 144 సెక్షన్ అమలులలో ఉన్నందున ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు. ప్రజలు ఈ సందర్భంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించవద్దని నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఖానాపూర్ టీ వాలెట్ నిర్వాహకుడికి బహుమతి

ఖానాపూర్, డిసెంబర్ 31: ఖానాపూర్‌లో మీసేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్న అబ్దుల్ ఖలీల్‌కు ప్రభుత్వం నుంచి ప్రశంస బహుమతి అందింది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకుగాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీ వాలెట్ ద్వారా డిజిటల్ లావాదేవీలను అధికంగా చేసిన టీవాలెట్ నిర్వాహకులకు ప్రభుత్వం నుంచి ప్రదానం చేసిన బహుమతుల్లో ఖానాపూర్‌కు చెందిన ఖలీల్‌క నగదు బహుమతి రూ.15వేలు దక్కింది. టీటా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీ సేవా కమిషషన్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా టీ వాలెట్ నిర్వహకులకు బహుమతులు ప్రదానం చేశారని ఖలీల్ పేర్కొన్నారు. మరింత ఉత్సాహంతో డిజిటల్ లావాదేవీలను నిర్వహిస్తూ తన వంతుగా ప్రజలను ప్రోత్సహించాలన్నారు.

నూతన వెలుగుల దిశగా..

- కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం
- పథకాల ఫలాలన్నీ ఈ సంవత్సరంలోనే..
- రాబోయే సాధారణ ఎన్నికలకు సైతం ఈ యేడు కీలకమే..

రాజకీయ ఒడిదొడుకులు.. నామినేటెడ్ పదవులు.. అధికార, ప్రతిపక్షాల ఎత్తులకు పైఎత్తులు, పోటా పోటీ సమీకరణలు.. ఓవైపు స్థానిక సమర సన్నాహం.. మరోవైపు ఈ సంవత్సరంలో నయా పొలిటికల్ ట్రెండ్‌ను సృష్టించబోనున్నాయంటున్నారు. కీలక రాజకీయ ఘట్టాలకు వేదికగా నిలవబోతున్న 2018 సంవత్సరానికి అన్ని వర్గాల ప్రజలు సహృదయంలో స్వాగతం పలుకుతూ ఈ యేడు అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మల్ జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పథకాలు పూర్తయ్యే దశలో ఉన్నందున ఆ పథకాల ఫలాలు అందరి దరికి చేరనున్నాయంటున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న పలు పథకాలు ఈ సంవత్సరంలోనే పూర్తి కాబోతుండడం లక్ష్య సాధనకు మార్గం సుగమమవుతుందంటున్నారు. మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పథకం, ఆర్మూర్ నుంచి నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ వరకు రైల్వేమార్గం నిర్మాణానికి సర్వే పనులు మొదలు కాబోతుండడం, 420కేవీ విద్యుత కేంద్రం పనులు పూర్తవ్వడం, హైలెవల్ కెనాల్ పనులు చివరి దశలో ఉండడం లాంటి పరిణామాలన్ని ఈ కొత్త సంవత్సరానికి ఊతమివ్వబోనున్నాయి.

● విద్యా, వైద్య రంగాలకు మహర్దశ

విద్యా, వైద్య రంగం పట్ల ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుండడం నిర్మల్ జిల్లాకు వరం కాబోతుందంటున్నారు. ముఖ్యంగా నిర్మల్‌లోని ఏరియా ఆసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కనిపిస్తుండడం వైద్య రంగానికి శుభ సూచకమంటున్నారు. ఇప్పటికే సూపర్ స్పెషాలిటీ వైద్య సౌకర్యాల కల్పనలో భాగంగా డయాలసిస్ సౌకర్యం, ఐసీయూ కేంద్రంతో పాటు ఈసారి మరిన్ని సౌకర్యాలు కల్పించనున్నారు. అలాగే జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల నియామకం, ఆధునిక సౌకర్యాల కల్పన లాంటి చర్యలు పేద వర్గాలకు వరం కానున్నాయంటున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రసూతి ఆసుపత్రిలో కూడా సౌకర్యాలు మెరుగు పడనున్నాయంటున్నారు. దీనికి తోడుగా విద్యా పరంగా కూడా నిర్మల్ జిల్లాలో పురోగమిస్తోంది. 2018 సంవత్సరంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలల పెంపుతో పాటు కస్తూరిబా, ఆదర్శ పాఠశాలల్లో సౌకర్యాల కల్పన, ఉపాధ్యాయుల నియామకం లాంటి చర్యలు వేగవంతం కానున్నాయంటున్నారు.


ఎల్లపెల్లి గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు

● డబుల్ బెడ్‌రూం దిశగా అడుగులు

ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పథకం అమలుకు ఈ సంవత్సరం పకడ్బందీ చర్యలు తీసుకోబోనుంది. భూ సేకరణపై దృష్టి సారించిన స్థానిక మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పలువురు కాంట్రాక్టర్‌లతో చర్చలు జరుపుతూ నిర్మాణ చర్యల వైపు దృష్టి పెట్టారు. ఎన్నికలకు ఒకే సంవత్సరం గడువు ఉండడంతో స్వయంగా హౌజింగ్ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తన సొంత పథకంను ఈయేడు పూర్తి చేసేందుకు సీరియస్‌గా దృష్టి సారించడం పేద వర్గాల్లో ఆశలు రేకేత్తిస్తోంది.

● మిషన్ భగీరథపై ఆశలు

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ఫలాలు ఈ సంవత్సరమే అందనున్నాయి. ప్రతి ఇంటికి తాగునీరు లక్ష్యంతో చేపట్టిన ఈ పథకం అనేక ఒడిదొడుకులు ఎదుర్కొని లక్ష్యానికి చేరువైంది. దీంతో ఈ సంవత్సరం మొదట్లోనే భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందే అవకాశాలు ఏర్పడుతున్నాయి.

● వెలుగుల వైపు ప్రస్థానం

సోన్ మండలం వెల్మల్ బొప్పారం వద్ద నిర్మిస్తున్న 420 కెవి విద్యుత్ కేంద్రం పనులు కూడా శరవేగంగా సాగుతున్నాయి. ఈ సంవత్సరం చివరి వరకు పనులన్ని దాదాపు పూర్తి కావడంతో జిల్లాకు ఇక విద్యుత్ సమస్య శాశ్వతంగా తీరబోనుందంటున్నారు. దీంతో జిల్లా అంతటా వెలుగుల శోభ ప్రభావించబోనుందంటున్నారు.

● రైల్వే లైన్ కోసం ఎదురుచూపులు

యేళ్ల నుంచి ఎదురుచూస్తున్న రైల్వే లైన్ ఏర్పాటుపై ఈ యేడు కార్యాచరణ వేగవంతం కానుందంటున్నారు. రైల్వే శాఖ సర్వే పనులను ఈ సంవత్సరం మొదలు పెట్టవచ్చంటున్నారు. రైల్వే మార్గం విషయంలో సర్కారు తన చర్యలను వేగవంతం చేయబోతుండడంతో ఈ దిశగా ఆశలు రెట్టింపవుతున్నాయి.

● కొలువులపై కోటి ఆశలు

ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకం కోసం టీఆర్టీ ప్రకటన జారీ చేయడం ఈ నియామకాల విషయంలో ఉమ్మడి జిల్లాను ప్రతిపాదిక చేసుకోబోనుండడం నిరుద్యోగులకు ఊరటనిస్తోంది. అలాగే ట్రాన్స్‌కోలోనూ, మరికొన్ని శాఖల్లోను ఉద్యోగాల ఖాళీల భర్తీ ప్రకటన లాంటి అంశాలు కొలువులపై ఆశలు పెట్టుకున్న నిరుద్యోగులకు కొండంతబలం నింపుతుందంటున్నారు.

● సాగునీటి ఫలాలు

హైలేవల్ కెనాల్ పనులు వేగంగా జరుగుతుండడం, ఇక్కడి కడెం, స్వర్ణ, గడ్డెన్న వాగు ప్రాజెక్టులకు కేంద్ర నిధులు అందబోతుండడం , అలాగే కాలువల ఆధునీకరణకు నిధులు అందనుండడం, మిషన్ కాకతీయ కింద మరికొన్ని చెరువులను పునరుద్దరించడం లాంటి పనులు ఈ సంవత్సరం సాగునీటి ఫలాలు అందించేందుకు సిద్దంగా ఉన్నాయంటున్నారు. అలాగే ఉత్సవ విగ్రహాలుగా మారిన ఎత్తిపోథల పథకాలకు పునరుజ్జీవం కల్పించబోతుండడం సాగునీటి రంగానికి స్వర్ణ యుగం కల్పించనుందంటున్నారు.

- నిర్మల్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి)

ఏడాదిలోగా నిర్మల్ ప్రజలకు తాగునీరు

- మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- అర్బన్‌లో మిషన్ భగీరథ పనులకు శంకుస్థాపన

నిర్మల్‌కల్చరల్, డిసెంబరు 31: వచ్చే ఏడాదిలోగా నిర్మల్ పట్టణ ప్రజలకు ఇంటింటికి తాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర దేవాదాయ, గృహనిర్మాణ, న్యాయశాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక గాంధీ పార్కులో 40 కోట్లతో నిర్మించ తలపెట్టిన మిషన్ భగీరథ పట్టణ పథకానికి ఆయన శంకుస్థాపన చేశారు. మిషన్ భగీరథ పథకాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో నీరు అందించే ప్రక్రియ మొదలైందన్నారు. జిల్లాలో 1750 కోట్లతో భైంసా, ఖానాపూర్, నిర్మల్ నియోజకవర్గాల్లోని గ్రామాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా నీరందించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు. పట్టణ వాసుల దాహార్తిని తీర్చే విధంగా మిషన్ భగీరథ పథకం అర్బన్ పథకం రూపొందించామని తెలిపారు. ఇందులో భాగంగా సుమారు రూ.40 కోట్ల వ్యయంతో జిల్లా కేంద్రంగా రూపుదిద్దుకున్న నిర్మల్ ప్రజలకు తాగునీరు సమస్య శాశ్వత పరిష్కారానికి గాను ఐదు రక్షిత మంచినీటి ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలోని మారుమూల ప్రాంతాలకు పైప్‌లైన్‌లను ఏర్పాటు చేసి కుళాయిల ద్వారా నీరందిస్తామన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ రెడ్డి చొరవతో రూ.40 కోట్లతో మిషన్ భగీరథ అర్బన్ పథకం మంజూరైందన్నారు. ఈ సందర్భంగా మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ ప్రశాంతి, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అజీంబిన్ యాహియా, ఏఎంసీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, రాంకిషన్ రెడ్డి, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ధర్మాజీ రాజేంధర్, కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేందర్, మిషన్ భగీరథ ఇంజనీర్ శ్రీనివాస్, కౌన్సిలర్ ఆకోజి కిషన్, రఫీక్, పతికే శ్రీను, తదితరులున్నారు.


మాట్లాడుతున్న మంత్రి అల్లోల

● పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే నేరాలు తగ్గుముఖం

నిర్మల్‌రూరల్, డిసెంబరు 31: పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే తగ్గుముఖం పట్టి శాంతి భద్రతలు నిలకడగా ఉంటాయనే భావనతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పోలీసు వ్యవస్థను పటిష్టం చేశారని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్మల్ పట్టణంలో రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ కం జిల్లా శిక్షణ కేంద్రాలను జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి ప్రారంభించారు. తొలుత మంత్రి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు అర్థరాత్రి నిర్భయంగా ప్రశాంతంగా వెళ్ళగలగాలనే మహత్మ గాంధీ కన్న కళలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను పటిష్టం చేశారని , మహిళలకు రక్షణ కోసం షీ టీంలను ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసు శాఖలో 30వేల మందికి పోలీసుల నియామకానికి అంచెలంచెలుగా ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేస్తుందన్నారు. అనంతరం కలెక్టర్ ప్రశాంతి మాట్లాడారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రామేశ్వర్‌రెడ్డి, ఎఎస్పీ దక్షిణమూర్తి, డీఎస్పీ మనోహర్ రెడ్డి, సీఐలు జీవన్ రెడ్డి, జాన్ దివాకర్, ఎస్ఐలు, తదితరులున్నారు.

● ఆలయాల అభివృద్ధికి రాష్ట్రసర్కారు పెద్దపీట

సోన్, డిసెంబరు 31: ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిదిలోని సాకెర గ్రామ శివారులో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత మందిరం కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జిల్లాలోని ఆలయాలైన భీమన్న, పోచమ్మ, ఎల్లమ్మ దేవతల ఆలయాల సంక్షేమానికి రూ.10లక్షల చొప్పున నిధులు విడుదల చేశామని తెలిపారు. వైశ్య పెడరేషన్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం ఫంక్షన్ హాల్, కన్యకా పరమేశ్వరీ దేవాలయం నిర్మించడం జరుగుతుందన్నారు. మందిరం కొరకు మొది విడతగా రూ.50లక్షలు, రెండో విడతలో రూ.50లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఫంక్షన్ హాల్‌ను సొంత ఖర్చులతో నిర్మించుకోవాలన్నారు. నేటి నుంచి 24గంటల విద్యుత్‌ను అందిస్తామన్నారు. అదేవిధంగా నాలుగు లైన్ రోడ్ల నిర్మాణం పనులను కూడా ప్రారంభించామని త్వరగా పూర్తి చేస్తామన్నారు. నిర్మల్ పట్టణంలో రద్దీ ఎక్కువగా ఉన్నందున ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడానికి త్వరలోనే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, ఎంపీటీసీ రాజ నర్సయ్య, ఉప సర్పంచ్ బర్మ నర్సయ్య, కిషన్, రాజు, తదితరులున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● టీఆర్ఎస్‌వీ పటిష్టతకు పాటుపడాలి ● ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు

మందమర్రి, డిసెంబర్ 31: ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు సూచించారు. ఆదివారం స్థానిక రెండో జోన్‌లోని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు నివాసం వద్ద చెన్నూర్ నియోజకవర్గ టీఆర్ఎస్‌వీ అధ్యక్షుడిగా నియమితులైన కిష్టంపేటకు చెందిన రాకేశ్ గౌడ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత సీమాంధ్రపాలకులు తెలంగాణలో అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల సంక్షేమానికే ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని పూర్తిగా అర్హులకు అందేలా చేపడుతున్న ఘనత ప్రభుత్వానిదే అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడం కోసం వ్యవసాయరంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అనేక ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామన్నారు. తాగునీటికు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా చెరువుల మరమ్మతులు చేపడుతున్నామన్నారు. చేతివృత్తులకు చేయూతనిచ్చేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించి సురక్షితనీరు అందించేందుకు మిషన్ కాకతీయలాంటి బృహత్తర పథకం చేపట్టామన్నారు. రైతాంగానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తూ నాణ్యమైన విద్యుత్‌ను అందజేస్తుంది తమ ప్రభుత్వమే అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేపడుతున్న తమ ప్రభుత్వ తీరును జీర్ణించుకోలేక ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రతిపక్షాల తీరును ఎండకట్టాలని ఆయన పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతోపని చేసే వారికి తగు విధంగా పదవులు కట్టబెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్‌వి ర్రాష్ట సంయుక్త కార్యదర్శి ఎండీ ముజాహిద్, కేసీఆర్‌సేవాదళ్ రాష్ట ఉపాధ్యక్షుడు నల్లాల శ్రావణ్, జిల్లా కోఆర్డినేటర్ బడికెల శ్రావణ్, జిల్లా పట్టణ నాయకులు శేఖర్, ముస్తాఫా, శ్రీకాంత్‌గౌడ్, మాసు వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు

● నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు..

నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు పేర్కొన్నారు. ఆదివారం ఆయన నివాసంలో ఆంధ్రజ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. నియోజకవర్గంలో మిషన్‌కాకతీయ కింద 169 చెరువులను మరమ్మతులు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వీటి ద్వారా 14,352 ఎకరాల ఆయకట్టుకు నీరు ఇస్తామని తెలిపారు. ఈ చెరువులకు సంబంధించి రూ.32కోట్ల 67లక్షల 78వేలు చెల్లింపులు జరిగాయని తెలిపారు. అదే విధంగా మిషన్‌భగీరథ కింద వందకోట్ల పైప్‌లైన్ పనులు కొనసాగుతున్నాయని వీటితోపాటు ట్యాంక్(ఇంట్రావిలేజ్) పైప్‌లైన్ పనులు 150కోట్లతో కొనసాగుతున్నాయని తెలిపారు. పట్టణాల్లో 38.75కోట్ల పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పంచాయతీరాజ్ కింద 88కోట్ల పనులు సాగుతున్నాయని తెలిపారు. ఆర్‌అండ్‌బీ కింద నియోజకవర్గంలో ప్రజల ప్రయాణ, రవాణసౌకర్యం నిమిత్తం గ్రామీణ, పట్టణాలకు సంబంధించి రహదారులకు 197కోట్ల పనులు జరుగుతున్నాయని తెలిపారు. దీనితో పాటు నేషనల్‌హైవే ఇందారం నుంచి అర్జున్ గుట్ట వరకు 240 కోట్ల రోడ్డు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల కింద 8కోట్ల పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఇంకా మిగిలిన పనులకు ప్రాజెక్టులు, ఇతర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం శాయశక్తులా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 31 అర్ధరాత్రి నుంచి 24గంటలు విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయం తీసుకోవడం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని రైతు కుటుంబాల నుంచి హర్షం వ్యక్తమవుతుందని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కింద మందమర్రి మున్సిపాలిటిలో మరుగుదొడ్ల లక్ష్యాన్ని పూర్తిచేసిందని, మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా ఎంపికైందని హర్షించదగ్గ విషయమన్నారు. ప్రజాహితమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని, ముఖ్యమంత్రి చేపడుతున్నటువంటి ప్రజాసంక్షేమ పథకాలు అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. 2018 నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.

ముగిసిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు



విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్

బెల్లంపల్లి టౌన్, డిసెంబర్ 31: బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి తిలక్ క్రీడామైదానంలో జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 29న ప్రారంభమైన రాష్ట్ర స్థాయి మాస్టర్స్ వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు 30వ తేదీ రాత్రి ఘనంగా ముగిసాయి. హామ్మెర్‌త్రో, డిస్క్‌త్రో, జావలీన్‌త్రో, షాట్‌పుట్, 10కెఎం రన్, 10కెఎం రన్ షాట్‌పుట్, 400మీటర్స్, లాంగ్‌జంప్, హామ్మెర్‌త్రో, డిస్క్‌త్రో, జావలీన్‌త్రో, షాట్‌పుట్, 200, 300, 400, హర్డ్లెస్, ట్రిపుల్‌జంప్, 4 ఇన్‌టూ 400మీటర్స్ రిలే, 1500 మీటర్స్, 5000మీటర్స్ వాకింగ్,5000,200 మీటర్స్, పోలేవాల్యూట్, 80, 100, 110 మీటర్ల హర్లెస్, 800మీటర్స్, 4 ఇన్‌టూ, 100 మీటర్స్ రీలే, 100 మీటర్ల పరుగుపందాలలో గెలుపొందిన విజేతలకు శనివారం రాత్రి మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, మాస్టర్స్ వెటరన్ అథ్లెటిక్ అసోసియేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షుడు, వరంగల్ సీబీసీఐడి డీఎస్పీ పులియాల రవికుమార్, హసన్‌పర్తి సీఐ పులియాల కిషన్ బహుమతులు అందజేశారు. ఈ సంధర్భంగా రేణికుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో రెండు రోజుల పాటు జరిగిన అథ్లెటిక్స్ పోటీలు జాతీయ స్థాయి పోటీలను తలపించాయని తెలిపారు. 35 సంవత్సరాల నుంచి 85 సంవత్సరాల వయస్సు గల వారు రాష్ట్ర నలుమూలల నుంచి స్త్రీ, పురుషులు హాజరై క్రీడాఖ్యాతిని రాష్ట్రానికి చాటి చెప్పారని పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి లేదా మార్చి నెలలో ఇదే క్రీడామైదానంలో జాతీయ ఫుట్‌బాల్, జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు బెల్లంపల్లిలో నిర్వహించి తీరుతామని మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు రవికుమార్ ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ క్రీడా మైధానం జాతీయ క్రీడలకు వేదిక అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఆరెపెల్లి శ్రీనివాస్, మిట్టపల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శి, ఎస్కే రాజ్‌మహ్మద్, జాతీయ రగ్బీ ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సంజయ్ కుమార్, పీఆర్‌ఓలు పులియాల రాజు, రవినాయక్ ,అరుణ్‌కుమార్, కార్యదర్శులు యాదండ్ల భాస్కర్, బండిరవి, ఎండి చాంద్‌పాషా, యాదండ్ల కృష్ణమూర్తి, బలరాం, కన్నూరి వెంకటేశ్వర్లు, జిల్లా అండర్- ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బొంకూరీ బాబురావు, తెలంగాణ పీఈటీల అసోసియేట్ అధ్యక్షుడు కె రామ్‌మోహన్, జిల్లా కార్యదర్శి సిరంగి గోపాల్, పీడీలు ఏ రమేశ్, కె పద్మ, శ్రీనివాస్, నిట్టూరి సంతోశ్, మల్లెపల్లి బబ్లు, జెడ్ అనీల్ కుమార్, పాల్గొన్నారు.

● క్రీడామిత్రులను కల్పింది..

వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలయ్య గౌడ్



రెండు రోజుల పాటు జరిగిన అథ్లెటిక్స్ పోటీలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల క్రీడాకారులను ఐక్యం చేశాయి. క్రీడల పట్ల ఆసక్తి తగ్గిపోతున్న ఈ రోజుల్లో యువకులను, విద్యార్థులను, క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపాయి. క్రీడ మిత్రులను కలిసే అదృష్టం దొరికింది.

● క్రీడాస్ఫూర్తిని కల్గించింది..

కట్కం రఘు జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు



ఇక్కడ జరిగిన క్రీడలు క్రీడాకారుల్లో స్ఫూర్తిని కల్గించాయి. రాష్ట్రంలో ఉన్న వెటరన్ క్రీడాకారులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి పూర్వ క్రీడాకారులకు అండగా నిల్చేందుకు దోహద పడ్డాయి.

రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి -వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు సోదరి కొడుకు - మేనల్లుడు
సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి సోదరుడి కుమారుడు - మేనల్లుడు
స్త్రీ అయినప్పుడు సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్‌డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?
ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు
సమాధానం : (బి)
వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్
సమాధానం : (డి)
వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్
నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?
ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు
సమాధానం : (ఎ)
వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ
సమాధానం : (బి)
వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు
సమాధానం : (సి)
వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు' అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు
సమాధానం : (ఎ)
వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె
సమాధానం : (సి)
వివరణ :ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే. కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు
సమాధానం : (డి)
వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?
ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు
సమాధానం : (బి)
వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్ఆర్ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018
ఫిల్మ్ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యాక్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.
టీవీ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

Define population and community

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

Jr. Inter Botany



Y.Somaprasad Reddy
Senior Faculty

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes.
Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards: INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

సంప్రదాయ ఆచారం.. జైజంగు, జైలింగు దీక్ష

నార్నూర్, డిసెంబరు 31: సంప్రదాయ ఆచారాలతో ఆదివాసీలు జై జంగో, జై లింగు దీక్షలు ఉమ్మడి జిల్లాల్లో తీసుకుంటున్నారని ఆదివాసీ సంఘం ఉట్నూర్ డివిజన్ యువనాయకులు నిరంజన్ తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర పరిధిలోని మహారాజ్ గూడ సమీపంలో దీక్షలకు ప్రత్యేక పుణ్యక్షేత్రం ఉందని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీలందరు ఐక్యతపై దీక్షలను నిర్వహించుకోవాలని ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆదివాసీలు తెలిపారు. మారుతి పటేల్, కాశీరాం, వినాయక్, కిషన్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఖాందేవ్ జాతర

నార్నూర్, డిసెంబరు 31: ప్రతి యేటా నార్నూర్ మండలంలో జరిగే ఖాందేవ్‌ని జాతర నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం నుంచి ఖాందేవుని ఆలయంలో పూజలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గ్రామ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్, బానోత్ జాలంసింగ్, మెస్రం నానాజీ, తొడసం నాగోరావు ఆధ్వర్యంలో జాతర నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. గత 60 సంవత్సరాలుగా సంప్రదాయ బద్ధంగా నిర్వహించే ఈ జాతరలో అందరు హాజరై సామూహంగా, శాంతి యుతంగా ప్రణాళికను రూపొందించారు. ప్రతి యేడాది జరిగే ఖాందేవుని జాతరలో మొక్కులు తీర్చుకోనేందుకు దళితులు, అన్ని వర్గాల ప్రజలు హాజరై మొక్కులు తీర్చుకుంటారు. దీనిపై ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోనేందుకు సన్నద్ధం అవుతున్నారు. ఏదీ ఎమైనప్పటికీ సంస్కృతి, ఆచారాలకు అనుగుణంగా జాతర నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితుల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి గిరిజన జాతరాలను నిర్వహించే ఏర్పాట్లు చేస్తున్నారు.

సంప్రదాయాన్ని చాటుకోనున్న ఆదివాసీ మహిళ

జనవరి 2న సంప్రదాయ బద్ధంగా నాటు నువ్వుల నూనెను సేవించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రతీసారి ఆదివాసీ ఆడపడుచు (తొడసం) నువ్వుల నూనెను సేవించి సంప్రదాయాన్ని కాపాడుకుంటున్నారు.

శాంతియుతంగా జాతర నిర్వహిస్తాం..

శాంతియుత వాతావరణంలో జాతర నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు జాతర ఏర్పట్లకు సహకరించాలి.

-మెస్రం నానాజీ, ఆలయ కమిటీ చైర్మన్

కేసీఆర్ సేవాదళ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

ఉట్నూర్, డిసెంబరు 31 : 2017 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం స్థానిక ప్రెస్ భవన్‌లో కేసీఆర్ సేవాదళ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభించారు. కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాథోడ్ చారులత ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించడంతో పాటు కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సక్రమంగా వినియోగించుకుంటున్నారన్నారు. వేసవి నాటికి అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీరు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులకు తెరదించి ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించుకోని శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల పోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రామారావు, రాథోడ్ శైలేందర్, దినేష్, మధు, సిద్దంరాజేశ్వర్, సోఫియాన్ పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఉట్నూర్ రూరల్, డిసెంబరు 31 : తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి కచ్చకాయల వీరయ్య, రాష్ట్ర నాయకుడు గడ్డం ప్రకాష్‌లు అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ భవన్‌లో 2018 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడారు. మండల విద్యావనరుల కేంద్రాల్లో కావాల్సిన ఉద్యోగులను నియమించాలని, ఫేరివిజన్ కమిటీ వేసి 11 పీఆర్సీని జూలై 2018 నుంచి అమలు చేయాలని అన్నారు. సీసీఈ విధానాన్ని రద్దు చేసి ప్రత్యేక వేతనంతో పని చేసిన టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, ఉపాధ్యాయులందరికి హెల్త్ కార్డులు అందించాలని ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలను విలీనం చేసి పూర్వ ప్రాథమిక విద్యను ప్రారంభించాలని, మధ్యాహ్న భోజన సరుకులను ప్రభుత్వమే సరఫరా చేసి, రెగ్యూలర్ వంట మనుషులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాదవత్‌రాజన్న, ప్రధాన కార్యదర్శి బండి విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు జాదవ్ సంజయ్, ఆడే సురేందర్, విలాస్, సంతోష్, జాదవ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి



మత్తడిగూడ చెరువులో చేపలు పడుతున్న గిరిజనులు

ఉట్నూర్ రూరల్, డిసెంబరు 30 : ఐటీడీఏ ద్వారా గిరిజన ప్రాంతాలలో ఉన్న చెరువులలో చేపల పెంపకం ద్వారా గిరిజనులకు ప్రత్యామ్నాయ ఆదాయం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు. ఐటీడీఏలో గతంలో చేపల పెంపకం పథకం అమలు కోసం ప్రత్యేక అధికారి ఉన్నప్పటికీ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా కార్యక్రమాలు అమలు చేయకుండా వదిలి వేస్తున్నారు. 20ళ్ల క్రితం ఇక్కడ ఉన్న వాసుదేవరావు పదవీ విరమణ చేయడంతో మరో అధికారిని అధికారులు నియమించకపోవడంతో చేపల పెంపకం పథకం చాలాకాలంగా నిలిచిపోయిందని రెండేళ్ల క్రితం ప్రత్యేక అధికారి వచ్చిన గిరిజనులకు ఎలాంటి ప్రయోజనాలు లభించడం లేదని గిరిజనులు వాపోతున్నారు. ఇటీవల బదిలీపై వెళ్లిన మరోకరిని నియమించలేదని అంటున్నారు. మండలంలోని మత్తడి గూడ చెరువులో అక్కడి గిరిజనులు గత కొన్నేళ్లుగా చేపల పెంపకం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి పొందుతున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్యక్రమాలు అంతగా ప్రయోజనం కల్గించడం లేదు. ప్రైవేటు కాంట్రాక్టర్ల ఏజెన్సీలో ఉన్న చెరువులలో చేప విత్తనాలను వేసి సగానికి పైగా లాభం పొందుతున్నారు. ఉత్సాహం ఉన్న గిరిజన సంఘాలకు మాత్రమే డబ్బులు ఇస్తున్నారని మత్తడి గూడకు చెందిన గిరిజన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీడీఏ ద్వారా గిరిజన ప్రాంతాలలోని చెరువులలో చేపలు పెంచి గిరిజనులకు ఆదాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గిరిజనులకు ఉపాధి కల్పించాలి..



గిరిజన ప్రాంతాలలోని చెరువులలో చేప పిల్లలు వేసి గిరిజనులకు ఉపాధి ఐటీడీఏ అధికారులు కల్పించాలి. గతంలో మాదిరిగా ఐటీడీఏ ఆధ్వర్యం ంలో గిరిజనులకు చేపలు పట్టే శిక్షణ వలలు అల్లే శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలి.

-సిడాం శంభు, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడుటకే 'రాయిసెంటర్'



ఉట్నూర్‌లోని గుస్సాడి గుట్టలో ఆదివాసీల జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఉట్నూర్, డిసెంబరు 31 : ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడానికి రాయిసెంటర్ వ్యవస్థను కొనసాగిస్తున్నామని జిల్లా రాయిసెంటర్ అధ్యక్షుడు(జిల్లామేడి) మెస్రం దుర్గు పటేల్ అన్నారు. 2017 సంవత్సరం ముగింపు రోజున స్థానిక గుస్సాడి గుట్టలో రాయిసెంటర్ 31వ వార్షికోత్సవం వేడుకలను ఆదివాసీ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావ నాటే, మావరాజ్, మావనాటే ముమ్మేసర్కార్ అంటూ అందులో భాగంగానే రాయిసెంటర్ వ్యవస్థను కొనసాగిస్తున్నామన్నారు. గిరిజన గ్రామాలలో ఎలాంటి తగాదాలు వచ్చిన గిరిజనులు రాయిసెంటర్ సార్‌మేడి పరిధిలోనే పరిష్కరించుకోవాలని, పోలీసు స్టేషన్‌కు వెళ్లవద్దని సూచించామని తెలిపారు. చెడు అలవాట్లను కొనసాగించకుండా ఆదివాసీ గిరిజనులందరు సుఖంగా సంతోషంగా ఉండాలన్నారు. రాయిసెంటర్‌లు క్రమ శిక్షణను పెంచి పోషిస్తాయని అన్నారు. రాయిసెంటర్ పరిధిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా మేడి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపబడుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఆదిమ గిరిజనుల అభివృద్ధి, సలహ కమిటీ చైర్మన్ కనక లక్కేరావు మాట్లాడుతూ 1987లో రాయిసెంటర్ వ్యవస్థను తిరిగి పునరుద్ధరించామన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆదిమ గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన గిరిజనులకు అందే విధంగా రాయిసెంటర్ల ద్వారా లాబోక్తులను ఎంపిక చేసే వారని అన్నారు. ప్రస్తుతం ఈ విధానం కొనసాగడం లేదని అన్నారు. గతంలో సెక్టోరియాల్ అధికారులు ఉన్న పుడు గ్రామీణ ప్రాంతాలకు అధికారులు చేరుకోని ఐటీడీఏ పథకాలను రాయిసెంటర్ల ద్వారా గిరిజనులకు తెలిపి వారికి అందించేవారన్నారు. ఆదివారం రాత్రి వరకు జరగనున్న రాయిసెంటర్ వార్షికోత్సవంలో పలు విషయాలపై తీర్మానాలు చేయనున్నట్లు వివరించారు. బీర్సాయిపేట సార్‌మేడి హిరాకుమ్ర జాకుపటేల్, అర్క ఖమ్ము, తులసీరాం పటేల్, అర్క వసంత్, గెడాం గోపిచంద్, కేశవ్‌రావు, తుకారాం, మరప కోసు, సిడాం మదుకర్, భాస్కర్, చందన్, భుజంగ్‌రావు పాల్గొన్నారు.

'అస్తవ్యస్తంగా ప్రాథమిక విద్య'

ఇంద్రవెల్లి, డిసెంబరు 31 : మండలంలోని ప్రాథమిక విద్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని 5వ తరగతి విద్యార్థులకు అక్షరాలు రాని పరిస్థితి ఉందని బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ తోడసం చందప్‌రావు, సీడబ్లుసీ సభ్యులు మీర్జాయాకుబ్‌బేగ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బాలల పరిరక్షణ, బాలల ఉచిత, నిర్బంధ విద్య హక్కుచట్టం 2009 అములుకై పని చేస్తున్న ఎంవీ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి డి. నర్సింలుతో కలిసి తాము మండలంలోని ఎమాయికుంట, సమాక, తుమ్మగూడ, ముత్నూర్ పాఠశాలలో గత రెండు రోజులుగా పరిశీలించామన్నారు. 4,5వ తరగతి పిల్లల స్థాయిలో ఆట వస్తువులు, రోజు వారి పని ముట్లు, అక్షర మాలలు చూపించిన రాయలేని పరిస్థితి ఉందన్నారు. ఆయా పాఠశాలలో చదువుతున్న ఓసీ, బీసీ విద్యార్థులతో పాటు గిరిజనేతరులో ఒక తెగ విద్యార్థుల పరిస్థితి బాగానే ఉన్న గోండు, కొలాం ఇతర ఆదివాసీల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. పాఠశాలల నిర్వహణ, అధికారుల నిర్లక్ష్యంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ విద్యావిధానం గాడిలో పెట్టనట్లయితే పరిస్థితి ఇదే విధంగా ఉండి వెనుకబడిన విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు.

ఇంటర్వ్యూ

స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం



సోమాసే దిలీప్, ఈవో, ఉట్నూర్

ఆంధ్రజ్యోతి: స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు ?

ఈవో: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉట్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో 1051 మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. 20 శాతం పనులు పూర్తి అయ్యాయి. ఒకోక్క మరుగుదొడ్డికి రూ.12 వేలు మంజూరు చేస్తుండడంతో ప్రజలు మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ముందుకు వస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ఉట్నూర్ పట్టణంలో ఇంటి పన్నుల వసూళ్ల లక్ష్యం ఎంతా?

ఈవో: ఉట్నూర్ పట్టణంలో ఇంటి పన్నుల లక్ష్యం రూ.18 లక్షలు. ఇప్పటి వరకు 60 శాతం ఇంటి పన్నులు వసూళ్లు అయ్యాయి. మిగితావి త్వరలోనే పూర్తి చేస్తాం.

ఆంధ్రజ్యోతి: తైబజార్‌ల నిర్వహణతో ఎంత ఆదాయం వస్తుంది ?

ఈవో: ఉట్నూర్ పట్టణంలో ఆదివారం వారసంత, గురువారం మినీబజార్ నిర్వహించడం ద్వారా రూ.6.59 లక్షల ఆదాయం తైబజార్ ద్వారా పంచాయతీకి వస్తోంది. ఈ డబ్బులతో గ్రామాఅభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం.

-ఉట్నూర్ రూరల్

సీఐగా పదోన్నతి పొందిన ఎస్సై మహేందర్ రెడ్డి


ఎస్సై మహేంధర్ రెడ్డి

లక్ష్మణచాంద, డిసెంబరు 31: మండల ఎస్సై మహేందర్‌రెడ్డి ఇంటలిజెన్స్ విభాగంలో సీఐగా పదోన్నతి పొందారు. ఆయన 21 నెలల పాటు మండలంలో సేవలు అందించారు. క్రైం రేటును అదుపులో ఉంచుతూ.. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. ఇసుక మాఫియాను అరికట్టడంలోను, గుడుంబా తయారీ, విక్రయాలను నిరోధించడంలోనూ ప్రత్యేక చర్యలు తీసుకున్నాడు.

ఇంటర్వ్యూ

వారం రోజుల ముందు నారు మళ్లకు 4జీ గులికలు వేయాలి


ఆసం రవి, మండల వ్యవసాయాధికారి, ఖానాపూర్

ఆంధ్రజ్యోతి: యాసంగి నాట్లు వేసేందుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు? రైతులకు ఏమైనా సూచనలు అందిస్తున్నారా?

అధికారి: నాటువేసే వారం రోజుల ముందు నారు మళ్లకు 4జీ గుళికలు వేయాలి. ఇలా చేయడం ద్వారా నాటు వేసిన వారం రోజుల నుంచి పది రోజుల వరకూ మొక్కను పురుగు భారినపడకుండా కాపాడుకోవచ్చు.

ఆంధ్రజ్యోతి: నారుమళ్లకు సోకే పాంపాడా వ్యాధి సోకకుండా ఏలా కాపాడుకోవాలి?

అధికారి: పాంపొడ సోకిన నారుమడిని ఒక ఎకరానికి సరిపడా ఎక్సాకనాజోల్ ద్రావణం 40ఎంఎల్, క్లోరి-60 ద్రావణం ఎంఎల్ ఒక డబ్బా నీటిలో కలిపి స్ప్రే చేయాలి. ఈ-పాస్ యంత్రాలతో ఎరువుల విక్రయం చేస్తున్నందునా రైతులు తప్పకుండా ఆధార్ కార్డు తీసుకువెళ్లాలి.

ఆంధ్రజ్యోతి: టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయా?

అధికారి: ప్రస్తుతం 200 టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయి. కావాల్సిన రైతులు మండల వ్యవసాయకార్యాలయంలో సంప్రదించాలి.

- ఖానాపూర్, డిసెంబరు 31

ఊపందుకున్న యాసంగి

- డీ- 27, డీ- 28ల ద్వారా నీరివ్వాలని రైతుల డిమాండ్


వరి నారును సేకరిస్తున్న మహిళలు, పొలాన్ని చదును చేస్తున్న రైతు



ఖానాపూర్, డిసెంబర్ 31: మండలంలో యాసంగికి వరి నాట్లు ఊపందుకు న్నాయి. ఇది వరకే నార్లు పోసుకున్న రైతు లు పొలం మళ్లను చదును చేస్తూ బురద మళ్లను సిద్ధం చేసుకుంటున్నారు. వ్యవసాయ బావులపై ఆధారపడ్డ రైతులు వరినాట్లు వేస్తున్నారు. ఖరీఫ్‌లో దోమపోటు వ్యాధి సోకి పంట దెబ్బతిన్నప్పటికీ రైతులు మళ్లీ వరి నాట్లు వేసేందుకే మొగ్గు చూపుతున్నారు. తమకున్న వ్యవసాయ భూమి మొత్తం కాకున్న ఒక వ్యవసాయ బావి ద్వారా కనీసం ఒక ఎకరం నుంచి రెండు ఎకరాల పొలంలోనైనా నాట్లు వేసుకునేందుకు సమాయత్తం అవుతున్నారు. సరస్వతీ ఉప కాలువలు డీ - 27, డీ- 28లకు నీరస్తుందా లేదా అనే డైలామాలో రైతులు ఉన్నారు. వారి వ్యవసాయ బావులలో ఉన్న నీటిని నమ్ముకుని రైతులు నాట్లనైతే వేస్తున్నారు. ఇప్పుడు వారబంది పద్దతిలో శ్రీరాం సాగర్ నుంచి సరస్వతీ కాలువకు నీరందిస్తుండడంతో ఖానాపూర్ మండల ప్రజల్లో ఆశ లు చిగురించాయి. కాని అధికారులు డీ- 27, డీ- 28 కాలువలకు మరమ్మతులు చేపడతామని సమీపంలోని డీ- 25 వరకు నీరిచ్చి డీ-27, డీ-28లకు నీరు రాకుండా అడ్డుకట్టలు వేశారు. దీంతో నీరు వస్తుందనే రైతుల ఆశలు ఆవిరైపోయాయి. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు రైతులు గత రెండు రోజుల క్రితం డీ- 26 వద్ద వేసిన అడ్డుకట్ట ను తొలగించారు. ఈ నేపథ్యంలో డీ - 27, 28 లకు నీరివ్వాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరిస్తున్నారు. రైతులు పోరాడైనా కనీసం తమ గ్రామాల్లోని చెరువులు, కుంట లు నింపుకునేందుకైనా నీటిని తెచ్చుకుంటే తమ వ్యవసాయ బావుల్లో ఉన్ననీటితో చి 'వరి'కి ఘట్టెక్కుతామని రైతులు చెబుతున్నా రు. అధికారులు స్పందించి కాలువ మరమ్మ తులు పనులు ప్రారంభం అయ్యే వరకైనా డీ-27, 28లకు నీరందించి తమకు అండగా నిలవాలని రైతులు కోరుతున్నారు.

చెరువులు నింపుకునేందుకైనా నీరివ్వాలి



పక్కనే ఉన్న డీ - 26 వరకు నీరిచ్చి మా రెండు మండలాలకు ఉపయోగపడే డీ 27, 28 కాలువలకు నీరివ్వకపోవడం సరికాదు. కాలువల మరమ్మతు పనులు ప్రారంభం అయ్యే వరకైనా కనీసం చెరువులు, కుంటలు నింపుకునేందుకు నీరిచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- దొనికెని దయానంద్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు

బోరు బావి నీటిపై ఆధారపడి నాట్లు వేశాను



నాకున్న రెండు వ్యవసాయ బావులపై ఆధారపడి రెండు ఎకరాల్లో నాట్లు వేశాను. ప్రస్తుతం నీళ్ల సరిపోతున్నా రానున్న రోజుల్లో ఏలా ఉంటుందో తెలియదు. మా గ్రామ ఊర చెరువు నింపుకునేందుకు డీ 27 కాలువ ద్వారా నీరందిస్తే బాగుంటుంది. చెరువులో నీళ్ల ఉంటే చుట్టూ పక్కల ఉన్న వ్యవసాయ భూముల్లో నీరు ఉంటాయి. లేకపోతే బావులు ఎండిపోతాయి.

- సార్ల నర్సయ్య, రైతు తర్లపాడ్

'యువత చెడు అలవాట్లను వదిలిపెట్టాలి'


వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

దస్తూరాబాద్, డిసెంబరు 31: యువతతో స్నేహపూర్వక వాతావరణానికే క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్సై నాగపురి శ్రీనివాస్ తెలిపారు. యువత చెడు అలవాట్లను వదిలిపెట్టాలని సూచించారు. పోలీసుల ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్‌లో దస్తూరాబాద్‌పై మల్లాపూర్ జట్టు విజయం సాధించింది. దస్తూరాబాద్ యువకులు రన్నరప్‌గా నిలిచారు. టోర్నమెంట్ గెలిచిన జట్టుకు జనవరి నాలుగున బహుమతులు అందజేస్తామని ఎస్సై నాగపురి శ్రీనివాస్ తెలిపారు.

మున్నూరుకాపు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మున్సిపల్ చైర్ పర్సన్ అప్పాల గణేష్ చక్రవర్తి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్‌గణేష్ చక్రవర్తి

నిర్మల్‌కల్చరల్, డిసెంబరు 31: మున్నూరు కాపుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ అప్పాల గణేష్ చక్రవర్తి అన్నారు. ఆదివారం స్థానిక బుదవార్‌పేట్ మున్నూరు కాపు సంఘ భవనంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘ క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో మున్నూరుకాపు సామాజిక వర్గానికి మంచి గుర్తింపు ఉందన్నారు. సీఎం కేసీఆర్ నామినెటెడ్ పదవులల్లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుధవార్‌పేట్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అప్పాల మహేశ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎర్రవోతు రాజేంధర్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎంసీ లింగన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, బీజేపీ నేత అయ్యన్న గారి భూమయ్య, అప్పాల వంశీ, కొట్టె శేఖర్, ఆదుముల్ల రవి, పుప్పాల రాజేశ్వర్ తదితరులున్నారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

ఖానాపూర్‌రూరల్, డిసెంబరు 31: మండలంలోని తర్లపాడ్ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రహదారులపై చెత్త చెదారం తొలగించారు. విద్యార్థులు బాధ్యతాయుతంగా మెలగాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సంతోష్‌రెడ్డి తెలిపారు.

కడెం, డిసెంబరు 31: మండలంలోని మద్దిపడగ గ్రామంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల ఉపయోగాలను విద్యార్థులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చెత్తను తొలగిస్తున్న విద్యార్థినులు

ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తే ఉద్యమం తప్పదు

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రామారావు


మాట్లాడుతున్న రామారావు

ఖానాపూర్, డిసెంబరు 31: జిల్లాలో రేషనలైజేషన్ పేరిట ప్రభుత్వ పాఠశాలలు మూసి వేస్తే ఊరుకునేది లేదని, పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రామారావు అన్నారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో ఆయన మాట్లాడారు. రేషనలైజేషన్‌కు సంబంధించిన ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను మద్యాంతరంగా రద్దు చేయించిన ఘనత తమ సంఘానిదేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దుకు జోక్టో ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఫీజులను నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు శ్రీనివాస్, శంకర్, నర్సయ్య, వామన్‌రావు, రాజేశ్వర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఆదిలాబాద్ జిల్లాను అగ్రగామిగా నిలుపుతాం

- కొత్త యేడాది జిల్లాలో మరింత ప్రగతి
- సాగు నీటి ప్రాజెక్టులకు పెద్దపీట
- డిసెంబర్ నాటికి కోర్టా-చనకా ఆయకట్టుకు సాగునీరు
- 'ఆంధ్రజ్యోతి'తో మంత్రి జోగురామన్న

2018లో ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. గడిచిన నాలుగేళ్ల పాలన తనకెంతో సంతృప్తినిచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి మంత్రివర్గంలో పని చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే 2018లోనూ మరింత ప్రగతిని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయనను 'ఆంధ్రజ్యోతి' పలుకరించగా మరిన్ని వివరాలను వెల్లడించారిలా..



మాట్లాడుతున్న మంత్రి జోగు రామన్న

ఆంధ్రజ్యోతి: జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను ఎలా అదిగమిస్తారు?

మంత్రి: రాష్ట్రంలోనే వెనుకబడిన జిల్లాగా పేరున్న ఆదిలాబాద్ జిల్లాలో కరువు పరిస్థితులను అదిగమించేందుకు ప్రత్యేక దృష్టిని సారించాం. ప్రధానంగా సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్నాం. కోర్టా-చనకా బ్యారేజి, హత్తిఘాట్ ఎత్తిపోతల పథకాల ద్వారా 2018 డిసెంబర్ నాటికి మరో 50 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తాం. ఇందులో భాగంగానే మరిన్ని కొత్త చెరువుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. బీడు భూములను సస్యశ్యామలం చేసి జిల్లా వెనుకబాటుతనాన్ని రూపుమాపుతాం. సాగునీటి కల్పనతోనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ప్రభుత్వం గుర్తించింది.

ఆంధ్రజ్యోతి: ఆర్మూర్-ఆదిలాబాద్ రైల్వే లైన్ నిర్మాణం పనులు ఏ దశలో ఉన్నాయి?

మంత్రి: రైల్వే లైన్ నిర్మాణానికి ప్రభుత్వ వాటా నిధులను కేటాయించింది. పనులు సర్వే దశలో కొనసాగుతున్నాయి. అలాగే పట్టణ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గణేష్ మందిర్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.75కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులను ప్రారంభిస్తాం. దీనికి తోడు జైనథ్ మండలంలో గిమ్మా, గూడ గ్రామాల వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణాలను కూడా చేపడుతాం.

ఆంధ్రజ్యోతి: సిమెంట్ పరిశ్రమ (సీసీఐ) పున: ప్రారంభానికి ప్రయత్నాలు జరుగుతున్నాయా?

మంత్రి: జిల్లాలో ప్రధాన పరిశ్రమగా చెప్పుకునే మూతపడిన సిమెంట్ పరిశ్రమను పున: ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సగం వాటాను భరిస్తామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కేంద్రానికి లేక ఇప్పించడం జరిగింది. అయిన కేంద్ర ప్రభుత్వం సిమెంట్ పరిశ్రమ ప్రారంభానికి ఆసక్తి చూపడం లేదు. కేంద్రం నిర్లక్ష్యమే సీసీఐ పున: ప్రారంభానికి ఆటంకంగా మారుతుంది. పరిశ్రమను ప్రారంభించాలని కేంద్రంపై తరుచు ఒత్తిడి తెస్తునే ఉన్నాం. ప్రత్యామ్నయంగా యాపల్‌గూడ గ్రామ సమీపంలో రేణుక సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు భూ కేటాయింపు జరిగింది. త్వరలోనే పరిశ్రమ నిర్మాణం పనులను చేపడుతాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో కొనసాగుతున్న గిరిజనుల ఆందోళనలకు ఎలాంటి పరిష్కారం చూపుతారు?

మంత్రి: గిరిజనుల ఆందోళన దృష్ట్యా వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇరు వర్గాలు సమన్వయం పాటించి శాంతియుతంగా డిమాండ్లను పరిష్కరించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలను పరిష్కరించి మిగితా విషయాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం. మొత్తానికి గిరిజనుల సమస్యలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయి. జిల్లాలో శాంతిని నెలకొల్పేందుకు ఇరు వర్గాలు ప్రభుత్వానికి సహకరించాలి.

ఆంధ్రజ్యోతి: పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారా?

మంత్రి: మునుపెన్నడు లేని విధంగా ఆదిలాబాద్ పట్టణాన్ని అన్ని హంగుల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం. పట్టణంలోని రాంనగర్ నుంచి తిర్పెల్లి వరకు పాత నేషనల్ హైవే విస్తర్ణ పనులకు రూ.44 కోట్లను మంజూరు చేసుకోవడం జరిగింది. మరో పక్షం రోజుల్లో పనులను కూడా ప్రారంభిస్తాం. అలాగే జిల్లా కేంద్రంలో బీసీ భవన్‌తో పాటు ఆడిటోరియం నిర్మాణాన్ని చేపడుతాం. పట్టణ రోడ్లన్ని ఆధునీకరించి కొత్త హంగులు తీసుకొచ్చేందుకు తగిన చర్యలు చేపడుతున్నాం.

- ఆదిలాబాద్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి)

అవీ ఇవీ..



మొదటి రోజే పవర్ నిల్

- 24గంటలు కరెంట్‌కు నోచుకోని తాంసి రైతులు

తాంసి, డిసెంబరు 31: తెలంగాణ ప్రభుత్వం 24గంటల నిరంతర విద్యుత్ సరఫరాను ఆదివారం తెల్లవారుజాము నుంచి ప్రారంభించింది. అయితే మొదటి రోజు తాంసి గ్రామానికి చెందిన రైతులకు మాత్రం కరెంట్‌ను వినియోగించుకునే అవకాశం లేక పోయింది. ఎందుకంటే గత సంవత్సరం సంబంధించిన వ్యవసాయ కరెంట్ బకాయిలను రైతులు చెల్లించక పోవడంతో విద్యుత్ శాఖాధికారులు ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన ఫీజులను కట్ చేశారు. దీంతో బకాయిలు చెల్లించిన రైతులకు కూడా నిరాశే ఎదురైంది. కొంత మంది రైతులు బిల్లులు చెల్లించిన ప్పటికీ చెల్లించని కిందికే వచ్చింది. మొదటి రోజే ఈ పరిస్థితి నెలకొనడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే తమ పంటలను మార్కెట్‌లో అమ్ముకుంటున్నామని అప్పుడే బలవంతపు వసూళ్లకు దిగడం ఏ మేరకు న్యాయమని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. తమ బకాయిలు చెల్లించేందుకు కొంత సమయం ఇవ్వాలని అంటున్నారు. వెంటనే వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్‌ను సరఫరా చేయాలని లేనిపక్షంలో కలెక్టర్‌కు తమ మొర వినిపిస్తామంటున్నారు.

మీ సేవ నిర్వాహకుడికి రాష్ట్రస్థాయి అవార్డు

జైనథ్, డిసెంబరు 31: కేంద్ర ప్రభుత్వం నోట్ల రద్దు తర్వాత తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన టీ వాలెట్ ద్వారా నగదు రహిత లావాదేవీలను సామాన్య ప్రజలకు అందించినందుకు మండలంలోని గిమ్మా గ్రామానికి చెందిన బోరజ్ మీ సేవా నిర్వాహకులు నివాల్కర్ గజానన్ డిజిధన్ అవార్డుకు ఎంపికయ్యారు. తెలంగాణ ప్రభుత్వ ఐటీ శాఖ ప్రతిష్ఠాత్మక డిజిధన్ అవార్డును టీఎస్ ఎంఐడీ చైర్మన్ ప్రకాష్ రాష్ట్ర కమిషనర్ వి.ప్రకాష్ చేతుల మీదుగా శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ కార్యక్రమంలో అవార్డుతో పాటు రూ.25వేల చెక్కును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ స్థాయి ప్వరజలకు టీ వాలెట్ ద్వారా నగదు రహిత లావాదేవీలు చేసే విధంగా ఈ గుర్తింపు లభించిందన్నారు. దీంతో పాటు ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక సెల్ఫ్ ఉపయోగించే వారికి టీ వాలెట్‌ను పరిచయం చేసి తెలంగాణ రాష్ట్రంలోనే బోరజ్ కామన్ సర్వీస్ మీ సేవా కేంద్రాన్ని అగ్రభాగాన నిలిపామన్నారు. నాపై నమ్మకం ఉంచిన కేంద్ర రాష్ట్ర ఐటీ శాఖ మంత్రులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డు పొందిన గజాననను టీఎస్ ఐటీ అసోసియేషన్ అధ్యక్షుడు సందీప్ ముక్తా, తదితరులు అభినందించారు.

సర్కారు పాఠశాలల తనిఖీలకు రంగం సిద్ధం!

- 'త్రీ ఆర్స్' సీసీఈ, స్కూల్ బ్యాగు ఉత్తర్వుల అమలుపై సర్కారు దృష్టి
- ఈనెల 3నుంచి రాష్ట్ర బృందాల పరిశీలన

ప్రభుత్వ పాఠశాలల పనితీరును స్వయంగా పరిశీలించేందుకు ప్రత్యేక రాష్ట్ర బృందాలు రంగంలోకి దిగబోతున్నాయి. రాష్ట్ర విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా పాఠశాలల్లో అమలు చేస్తున్న త్రీ ఆర్స్, సీసీఈ విధానాలపై ఇక ముమ్మర తనిఖీలు జరగబోతున్నాయి. అలాగే ఇటీవల ప్రభుత్వం పిల్లల స్కూల్ బ్యాగుల బరువు తగ్గించాలంటూ జారీ చేసిన ఉత్తర్వులు ఏ మేరకు అమవుతాయన్నాయో అన్న అంశంపై ఆరాతీయనున్నాయి. దీని కోసం గాను ఈనెల 3నుంచి 9వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ తనిఖీలు జరిపేందుకు నిర్ణయించారు. రాష్ట్ర , విద్యాశాఖ డైరెక్టర్ దీనికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. అలాగే మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా పది తనిఖీ బృందాలను నియమించి వారికి జిల్లాలను సైతం కేటాయించారు. ఈ బృందాల్లో సీనియర్ పిజిహెచ్‌యంలు, ఓ సీనియర్ ఉపాధ్యాయుడు సభ్యులుగా ఉంటారు. స్థానికేతర ఉపాద్యాయులనే ఈ బృందంలో నియమించారు. దీంతో ఒత్తిడులు లేకుండా బృందం సభ్యులను స్వేచ్ఛగా తనిఖీలు జరిపే వాతావరణాన్ని కల్పిస్తున్నారు. ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో ఈ నెల 03 , 04 తేదీల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ తనిఖీలు నిర్వహించనున్నారు. తనిఖీల అనంతరం అదే రోజు డిఈఓ , సంబంధిత ప్రధానోపాద్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ప్రభుత్వం గత కొద్ది రోజుల నుంచి సిసీఈ , త్రీ ఆర్స్ లాంటి విధానంను పాఠశాలల్లో అమలు చేస్తున్న ఆశించిన ప్రగతి కనిపించడం లేదన్న ఆరోపణల నేపథ్యంలో విద్యాశాఖ ఈ ఆకస్మిక తనిఖీల కార్యచరణ చేపట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది.

● లోపభూయిష్ఠంగా సీసీఈ

విద్యాశాఖ భోధనల్లో సీసీఈ విదానాన్ని అమలు చేస్తుండడం మొదటి నుంచి విమర్శలకు తావిస్తోందంటున్నారు. విద్యార్థుల సామర్థ్యంను, వారికున్న పరిజ్ఞానంను పరిగణలోకి తీసుకోకుండా సృజనాత్మకథ పేరిట సిసిఈ విధానంతో జరుగుతున్న భోదన ఆచరణలో విఫలమవుతున్నట్లు పేర్కొంటున్నారు.



నిర్మల్ జిల్లాలోని ఓ పాఠశాల

సీసీఈ విదానంతో విద్యార్థులపై ఒత్తిడి పెరగడమే కాకుండా పనిభారం పెరుగుతుందని, సొంత జ్ఞానంతో కాకుండా ఇంటర్నేట్‌పై ఆధార పడాల్సిన పరిస్థితులు ఏర్పడిందంటున్నారు. సీసీఈపై విమర్శలు వస్తున్న సమయంలోనే మళ్లీ త్రీ ఆర్స్‌ను ప్రవేశపెట్టారు. దీనికి మూడు నెలల పాటు గడువు విధించి పిల్లలను కేటగిరిలుగ విభజించి చదవడం , రాయడం లాంటి కృత్యాలు చేపట్టాలని నిర్ణయించారు. అయితే దీనికి సంబంధించి రికార్డులను తారుమారు చేయడం, రోజు వారి దిన చర్యలకు సంబంధించి రిజిస్ట్రార్‌లను రాయడం, ఉపాద్యాయులకు అదనంగా మారిందంటున్నారు. కాగితాలకే పరిమితమవ్వడం తప్ప ఆచరణలో ఇది ఆశించిన ఫలితం ఇవ్వడం లేదంటున్నారు. వాస్తవ పరిస్థితులను, విద్యార్థుల శక్తి సామర్థ్యాలను పరిగణలోకి తీసుకోకుండా అమలు చేస్తున్న విద్యాభోధన విదానాలు ఫలితమివ్వడం లేదంటున్నారు.

● త్రీ ఆర్స్‌పైన భిన్నాభిప్రాయాలు

అన్ని ప్రభుత్వం పాఠశాలల్లో గత మూడు నెలల కిందట మొదలు పెట్టిన త్రీఆర్స్ ఖిధానం డిసెంబర్ ఆఖరుతో ముగిసిపోయింది. అయితే ఆచరణలో ఈ విధానం ఆశించిన ఫలితం ఇవ్వడం లేదంటున్నారు. త్రీఆర్స్‌తో సంబంధం లేకుండానే ఉపాధ్యాయులు, విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తూ వారిని క్రమంగా చదవడం, రాయడం లాంటి క్రియలు నేర్పుతున్నారు. అయితే త్రీఆర్స్ పేరిట రికార్డులను రాయడం, ప్రతిరోజు సమీక్షలు లాంటి వాటితో అందరిపై ఒత్తిడి పెరిగిందంటున్నారు. ఈ ఒత్తిడి కారణంగా త్రీఆర్స్‌పై కూడా విమర్శలున్నాయి.

● డీఈవో ఆధ్వర్యంలో తనిఖీలు

జిల్లా విద్యాశాఖ అధికారి నేతృత్వంలోనే ఈ తనిఖీలు జరగనున్నాయి. జిల్లాలో తనిఖీలు నిర్వహించే బృందాలను అన్ని రకాల సౌకర్యాలను సంబందిత డిఈఓలు కల్పించనున్నారు. తనిఖీల అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించి సీసీఈ, త్రీ ఆర్స్ ప్రగతిని నిర్ధారించనున్నారు. ఈ తనిఖీల నివేదికలు, వైఫల్యాల బాధ్యులపై కూడా విద్యాశాఖకు నివేదికలు అందించనున్నట్లు సమాచారం.

● స్కూల్ బ్యాగు బరువుపై ఆరా

ఇటీవల ప్రభుత్వం బడి పిల్లల స్కూల్ బ్యాగు బరువు నిర్ధేశితంగా ఉండాలంటూ జారీ చేసిన ఉత్తర్వులపై కూడా ఈ తనిఖీ బృందాలు దృష్టి సారించనున్నాయంటున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలు తమ బరువు కన్నా రెండింతల బరువుతో పుస్తకాలను మోస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సంగతిని సర్కారు గుర్తించింది. దీని కోసం గాను స్కూల్ బ్యాగు బరువును తక్షణమే తగ్గించాలంటూ అన్ని పాఠశాలలకు ఆదేశాలిచ్చింది. ఆ ఆదేశాలు ఏ మేరకు అమలవుతున్నాయన్న అంశాన్ని కూడా ఈ తనిఖీల్లో పరిశీలించనున్నారు.

- నిర్మల్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి)



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మన కిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుం డానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అల వాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा




సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



— — దారి కనుక్కోండి



రంగులు వేయండి

పొడుపు కథలు

పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.


జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....

జవాబులు

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS




బొమ్మ గీయండి

సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్

చుక్కలు కలపండి



'ఆంధ్రజ్యోతి'లో నూతన సంవత్సర వేడుకలు


కేక్ కట్ చేస్తున్న బ్రాంచ్ మేనేజర్ సంపత్‌రెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి సంజీవ్ కుమార్

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో ఆదివారం అర్ధరాత్రి 2018 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. యూనిట్ బ్రాంచ్ మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్‌కుమార్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్క్యులేషన్ ఏజీఎం రామశర్మ, ఏడీవీటీ ఇన్‌చార్జి రాజేశ్వర్, ఏసీఎం పరశురాం గౌడ్, టెక్నికల్ ఇన్‌చార్జి రవి ప్రసాద్, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ డెస్క్ ఇన్‌చార్జీలు, సబ్ ఎడిటర్లు, ఏడీవీటీ, సర్క్యులేషన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థి లక్ష్మీప్రసాద్

కడెం , డిసెంబరు 31 : మండలంలోని నవాబ్‌పేట్ గ్రామానికి చెందిన కొమురవెల్లి లక్ష్మీప్రసాద్ అనే విద్యార్థి బ్లాక్ బెల్ట్ సాధించినట్లు కరాటే మాస్టర్ నిర్మల్ జిల్లా స్టైల్ ఛీప్ కె. భూమేష్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యార్థి లక్ష్మీప్రసాద్ ఆత్మ రక్షణ విద్య కరాటేలో చిన్న నాటి నుంచి కఠోర సాధనతో కరాటే ఉన్నత స్థానమైన బ్లాక్ బెల్ట్‌ను సాధించాడని పేర్కొన్నారు. 12 సంవత్సరాల పాటు శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో లక్ష్మీప్రసాద్ ఎన్నో పథకాలు సాధించారని తెలిపారు. డిసెంబరు 28 న హైదరాబాద్‌లో ఓకి నావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన ఆల్ ఇండియా బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. ప్రదర్శను వీక్షించిన ఇండియన్ గ్రాండ్ మాస్టర్ ఎన్. శ్రీనివాస్ ప్రసాద్‌కు బాక్ బెల్ట్‌ను ప్రదానం చేసి, ధృువీకరణ పత్రం అందజేశారు. చిన్న వయస్సులో బ్లాక్ బెల్ట్ సాధించిన ప్రసాద్‌ను పలువురు అభినందించారు.


ప్రసాద్‌కు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న దృశ్యం



గ్రామాల్లో ఏర్పాటు చేసిన సోలార్ మంచినీటి పథకం



'కన్నీటి' కష్టాలకు చెక్..

- మారుమూల గ్రామాల్లో సోలార్ పంపు సెట్లు
- తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం
- రూ.1.28 కోట్లతో 32 గ్రామాల్లో ఏర్పాటు

ఆసిఫాబాద్ రూరల్, డిసెంబర్ 31: కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజన గ్రామాలే ఎక్కువగా న్నాయి. ఈ గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరం చేందుకు అధికారులు గ్రామాల్లో నీటి ట్యాంకులు నిర్మించినప్పటికీ తాగునీటి సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కావడం ఏలదు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్యలు కొన్ని గ్రామాల్లో తీవ్రమవుతున్నాయి. అడవుల్లో ఉన్న గ్రామాలలో అయితే విద్యుత్ సమస్యల కారణంగా విద్యుత్ సరఫరాకు తరుచు అంతరాయం ఏరక్షొడుతూ నీటి పంపులు కాలిపోతున్నాయి. దీంతో గ్రామాలలో నీటి పథకాలు ఉన్నప్పటికీ సక్రమంగా పని చేయడం లేదు. ఇలాంటి మారుమూల గ్రామాల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సోలార్ పంపు సెట్ల ద్వారా తాగునీటిని అందించాలని భావించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టింది. జిల్లాలో అత్యంత మారుమూల ప్రాంతాలను గుర్తించి ఆ గ్రామాల్లో శాశ్వత ప్రతిపాదికన సోలార్ ఆధారత పంపు సెట్లను ఏర్పాటు చేస్తున్నారు. దాదాపుగా 32 గ్రామాల్లో రూ.1.28 కోట్లతో ప్రత్యేకంగా ఈ పంపు సెట్లను ఏర్పాటు చేసి మారు మూల గ్రామాల్లో శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నారు.

32 గ్రామాల్లో సోలార్ పంపు సెట్లు

గిరిజన ప్రాంతాలు ఎక్కువగా న్న జిల్లాలోని 32 గ్రామాల్లో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేయడం ద్వారా ఆ గ్రామాల గిరిజనులకు తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆసిఫాబాద్, జైనూర్, కెరమెరి, రెబ్బెన, సిర్పూర్(యు), తిర్యాణి, మండలాల్లో మారు మూల ప్రాంతాల్లో 32 గ్రామాలకు టీఎస్ఆర్‌డబ్ల్యూఎస్ఎస్‌పీ(తెలంగాణ రాష్ట్ర రూరల్ వాటర్ సప్లయి సోలార్ పంప్స్) అనే పథకం ద్వారా ప్రపంచ బ్యాంకు నిధుల ద్వారా ఈ స్కీంలను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కొక్క గ్రామంలో సోలార్ పంపు సెట్‌ను ఏర్పాటు చేసేందుకు రూ.4 లక్షలను వెచ్చించనున్నారు. జైనూర్ మండలంలో రెండు గ్రామాలు, మార్లవాయి పంచాయతీలోని లక్ష్మణ్ పటేల్‌గూడ, ఊసేగాం పంచాయతీలోని పొచం లొద్ది, కెరమెరి మండలంలోని 9 గ్రామాలు కోట, అంతాపూర్, ముఖ్దంగూడ, శంకర్‌లొద్ది, గోండ్‌గూడ, లెండిజాల, గౌరి, లెండిగూడ, ఇందాపూర్ గోండ్‌గూడ, రెబ్బెన మండలంలోని ఒక గ్రామం, సిర్పూర్(యు)లోని గోండుగూడ, గుమ్నూర్, కమ్ముగూడ, మారుగూడ, కారోబారి గూడ, పిట్టగూడ, లింగాపూర్, చోర్‌పల్లి, పంగిడి, శెట్టిహడ్పనూర్‌తో పాటు మండలంలోని మరో ఆరు గ్రామాలు ఉన్నాయి. అదే విధంగా తిర్యాణి మండలంలోని గిన్నెధరి పంచాయతీ పరిధిలోని నవేగాడ్, లొద్దిగూడ పంచాయతీలోని లొద్దిగూడ, గడెల్‌పల్లి పంచాయతీలోని రాళ్లకన్నెపల్లి గ్రామాలు ఎంపిక అయ్యాయి. గ్రామాల్లో సోలార్ పంపు సెట్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు ఒక్కొక్క పథకానికి రూ.4 లక్షల చొప్పున రూ.1.28 కోట్లు ఖర్చు చేయనున్నారు.

తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

జిల్లాలోని గిరిజన గ్రామాల్లో ప్రతి వేసవిలోనూ తాగునీటి సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్న ఈ మారు మూల గిరిజన గ్రామాల్లో సోలార్ పంపు సెట్లను ఏర్పాటు చేస్తుండడంతో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కానున్నది. ఈ గ్రామాల్లో రక్షత నీటి సరఫరా శాఖ ద్వారా ట్యాంకు ఉన్నప్పటికీ విద్యుత్ సమస్యల కారణంగా పథకాలు పని చేయడం లేదు. వేసవిలో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటోంది. ఫలితంగా గిరిజనులు ప్రతి ఏటా వేసవి కాలంలో వాగుల్లో, చెలిమెల నీటితో తమ దాహార్తిని తీర్చుకుంటున్నారు. ఎండలు మరీ ఎక్కువగా ఉన్న సమయాల్లో వాగులు, చెలిమెలు కూడా ఎంపి పోవడంతో తాగునీరు దొరకడం కష్టమవుతుంది. ఇలాంటి గ్రామాలకు వేసవిలో ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా చేపడుతున్న అధికారులు గ్రామాలకు కావాల్సిన నీటిని అందిస్తున్నప్పటికీ తాగునీటి సమస్యలు మాత్రం శాశ్వతంగా పరిష్కారం కావడం లేదు. దీంతో ఈ గ్రామాల్లో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేసి గ్రామాలకు నీటి సమస్యలు లేకుండా శాశ్వతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. మారు మూల గ్రామాల్లో శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేసి వాటి నిర్వాహణ సాధ్యమైంతన వరకు ఆయా గ్రామాల ప్రజలే చూసుకునేలా చర్యలు చేడపతున్నారు. విద్యుత్‌తో సంబంధం లేకుండా పని చేసేలా సోలాప్ పంపు సెట్ల ద్వారా ఈ గ్రామాల్లో తాగునీటి పథకాలు పని చేయనున్నాయి. ఈ గ్రామాల్లో సోలార్ పంపు సెట్ల పథకం విజయవంతమైతే మరిన్ని మారు మూల గ్రామాల్లో ఇలాంటి పథకాలను అమలు చేసే అవకాశం ఉంది. సౌరశక్తితో పని చేసే సోలార్ మోటార్లు విద్యుత్ అవసరం లేకుండా పని చేస్తాయి. టీఎస్ఆర్‌డబ్ల్యూఎస్ఎస్‌పీ ద్వారా ఎంపికైన గ్రామాల్లో అవసరమైన చోట కొత్త బోరక్షా వేసి నీటి సామర్థ్యాన్ని బట్టి 1 లేదా 2హెచ్‌పీ మోటార్లను ఏర్పాటు చేస్తారు. సోలార్ ఫలకలకు అనుసంధానంగా బ్యాటరీ ఉంటుంది. సూర్యకాంతితో బ్యాటరీ చార్జీ అవుతుంది. నీరు అవసరమున్నప్పుడు మోటారు ఆన్ చేసుకోవచ్చు. విద్యుత్ అవసరం లేకుండానే కేవలం సౌరశక్తితోనే మోటారు నడుస్తుండటం వల్ల ఎప్పుడు నీళ్లు కావాలంటే అప్పుడు మోటారు ఆన్ చేసి నీటిని తీసుకోవచ్చు.

సినీ దర్శకుడిగా
సింగరేణి బిడ్డ

ప్రతిభ చూపుతున్న కోల్‌బెల్ట్ యువకుడు

శ్రీరాంపూర్, డిసెంబర్ 31: శ్రీరాంపూర్‌కు చెందిన ఓ యువకుడు సినిమాలపై బాల్యంలో ఆసక్తి పెంచుకుని ప్రతిభ చూపుతున్నారు. సింగరేణి ప్రాంతంలో విద్యభ్యాసం చేసిన సంపత్ సినీరంగం వైపు దృష్టి మరల్చారు. కుటుంబ నేపథ్యానికి సినీమా ఇండస్ట్రీతో సంబంధం లేనప్పటికి తన ఆత్మ విశ్వాసంతోనే ఆ రంగంలోకి అడుగు పెట్టారు. ముందుగా సహ దర్శకునిగా చేరి సినీ రంగంలో ప్రముఖ దర్శకుడిగా రాణిస్తూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.



దర్శకుడు రుద్రారపు సంపత్

కుటుంబ నేపథ్యం...

రుద్రారపు లక్ష్మి-వెంకటయ్యల దంపతులకు సంపత్, చిరంజీవి, కూతురు రాధ ఉన్నారు. ఇందులో పెద్దవాడైన సంపత్ శ్రీరాంపూర్‌లోని శారద శిశుమందిర్‌లో 7వ తరగతి వరకు చదువుకున్నారు. అనంతరం మంచిర్యాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. హైదరాబాద్‌కు వెళ్ళి అక్కడే ఇంజనీరింగ్ చేశారు. ఆ సమయంలో కొన్ని కథలు రాసి వాటిపై తోటి స్నేహితులతో చర్చించేవారు. బీటెక్ పూర్తి కాగానే ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ రంగంలో ఉద్యోగం చేశారు. అప్పటి నుంచి ఉద్యోగం చేస్తూనే సినీమాల్లో అవకాశం కోసం అన్వేషించారు.

తండ్రికి తెలియకుండానే...

సినిమా రంగంపై ఉన్న మక్కువతో సంపత్ తన తండ్రికి తెలియకుండానే ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. అలా నాలుగేళ్ళుగా సినీమా దర్శకునిగా అవకాశం కోసం ప్రయత్నించిన సంపత్‌కు మంత్ర సినిమా నిర్మాత రవి ప్రకాష్‌తో పరిచయం ఏర్పడింది. ఆయన దర్శకుడు తులసిరాంకు పరిచయం చేశారు. అతనికి దర్శకత్వంపై ఉన్న ఆసక్తిని గమనించి మంత్ర సినిమాకు అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసే అవకాశం ఇచ్చారు. ఆ సమయంలో మంత్ర బృందం కొత్త సినిమా ప్రారంభించి సంపత్‌కు అవకాశం ఇచ్చినా అది మధ్యలోనే ఆగిపోయింది. దీంతో తీవ్ర నిరాశతో కొన్ని రోజులుగా ఖాళీగా ఉన్న సంపత్ తర్వాత వైవీఎస్ చౌదరి వద్దకు చేరారు. అప్పుడు సాయిధర్మతేజ్‌తో నిర్మించిన రేయ్ సినిమాకు పనిచేసే అవకాశం దక్కింది. రేయ్ సినిమాకు పని చేస్తున్న సమయంలోనే అసోసియేట్ దర్శకునిగా పని చేస్తున్నట్లు సంపత్ తండ్రి వెంకటయ్యకు తెలిసింది. తన కుమారునికి సినిమా రంగంపై ఉన్న ఆసక్తిని గమనించి ప్రోత్సహించడమే కాకుండా ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చూసుకున్నారు.

ఏక్ సినిమా దర్శకుడిగా...


తన కథను ఎందరో నిర్మాతలకు వివరించినప్పటికి బాగుందనడమే తప్ప నిర్మించేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన రుద్రారపు సంపత్‌కు ఇంజనీరింగ్‌లో తన స్నేహితుడైన వరంగల్‌కు చెందిన హరికృష్ణ తారసపడ్డాడు. సంపత్ సిద్ధం చేసుకున్న కథను విన్న హరికృష్ణ సినీమా తీసేందుకు ముందుకు వచ్చారు. దీంతో సంపత్ దర్శకత్వంలో హీరోహీరోయిన్‌లుగా బిష్ణుఅధికారి, హిమాన్షికురాణా, అపర్ణశర్మలతో ఏక్ సినిమాను ప్రారంభించారు. ఇందులో సీనియర్ హీరో సుమన్, పృధ్వి, బెనర్జీ, శ్రవణ్ వంటి నటులతో 40రోజుల పాటు పని చేశారు. మూడేళ్ళలో పూర్తి చేసి ఆడియో వేడుకలను హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో నిర్వహించగా ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున పాటల సీడీలను విడుదల చేశారు. ఏక్ సినిమా జనవరి మాసంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

కుటుంబ సభ్యుల ప్రోత్సాహం...

తన తల్లిదండ్రులు వెన్నుతట్టడం వల్లే తాను ముందుకు సాగానని సంపత్ పేర్కొంటున్నారు. తాను సినిమాల్లోకి వెళ్ళుతానని చెబితే వద్దన్న తండ్రి తన ఆసక్తిని గమనించి అండగా నిలిచాడన్నారు. ఓ సినిమాకు పని చేస్తున్న సమయంలో ఇతర వాటిపై శ్రద్ద పెట్టకుండా చూసుకోవాలని తన తండ్రి జాగ్రత్తలు చెప్పేవాడన్నారు. 2014లో మహారాష్ట్రలోని చంద్రాపూర్‌కు చెందిన మంజులను వివాహం చేసుకున్న తర్వాత అతనికి మద్దతు మరింత పెరిగింది. భర్త ఇప్పుడిప్పుడే సినిమా రంగంలో ఎదుగుతుండటంతో సంపత్‌పై భారం పడకుండా వారి పిల్లలు ఇషాశ్రీ, నిత్యశ్రీ, కళ్యాణ్‌తేజ్ బాగోగులు, చదువులను చూసుకుంటున్నారు.



నటుడు సుమన్‌కు దృశ్యాలపై వివరిస్తున్న సంపత్(ఫైల్)



తులసి ఆకులతో రోగాలు మాయం..!

ఎంతో పవిత్రంగా భావించి నిత్యం పూజలు చేసే తులసి చెట్టు ఆకులు మానవాలికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తుంది. తులసి ఆకులతో ఇంట్లో తయారు చేసిన చిట్కాలతో అనేక ఆరోగ్యకర ప్రయోజనాలను పొందవచ్చు. అనేక చిన్న చిన్న ఆరోగ్య సమ్యలతో ఇబ్బంది పడుతున్న వారు తులసి ఆకులతో ఇంట్లోనే తయారు చేసిన చిట్కాలతో ఉపశమనాన్ని పొందవచ్చు.

◆ వాంకిడి

- జ్ఞాపకశక్తి పెంచడంతో తులసి ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి. నిత్యం కొన్ని తులసి ఆకులను నమిలి తింటుంటే మెదడు చురుగ్గా మారి జ్ఞాపకశక్తి పెరుగుతుంది.
- కొన్ని తులసి ఆకులను కొద్దిగా యాలకుల పొడిని , కొంచెం చక్కెరను తీసుకుని అర లీటరు నీటలో బాగా మరిగించి ఆ ద్రవాన్ని సేవిస్తే జ్వరం, జలుబు వంటి అంటు వ్యాధులు తగ్గతాయి.
- కొన్ని తులసి ఆకులను తీసుకుని నమలి రసాన్ని మింగితే దగ్గు,

రసం సేవిస్తే జలుబు, గొంతునొప్పి నుంచి ఉపశమనం

జలుబు, సైనప్లూ వంటి జ్వరాలు తగ్గి శ్వాసకోశ సమస్యలు తగ్గతాయి.

- కొన్ని తులసి ఆకులను నీటిలో మరిగించి ఆ ద్రవాన్ని పుక్కిలించినా, సేవించినా గొంతునొప్పి, మంట తగ్గిపోతాయి.
- తులసి ఆకులను రసంగా చేసిన దానికి తేనెను కలిపి సేవిస్తే కొద్ది రోజుల్లోనే కిడ్నీ స్టోన్స్ కరిగిపోతాయి.
- రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించంలో, గుండె జబ్బులు రాకుండా చూడడంతో తులసి ఆకులు బాగా పనిచేస్తాయి.
- నిత్యం 10 నుంచి 12 తులసి ఆకులను నమిలి తింటుంటే రక్తం శుద్ధి అవుతుంది. ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలనుంచి విముక్తి పొందవచ్చు.
- నోటిలో పుండ్లు, పొక్కులు ఉంటే తులసి ఆకులను నమిలి తింటే అవి తగ్గుముఖం పడతాయి.
- కీటకాలు, పురుగులు కుట్టినప్పుడు ఆ ప్రదేశంలో కొద్దిగా తులసి ఆకుల రసం రాస్తే అక్కడ ఏర్పడే మంట, దురద, నొప్పి తుగ్గుతుంది.
- ఎండిన తులసి ఆకులను చూర్ణంచేసి ఆవనూనే కలిపి పేస్ట్‌లా తయారు చేసి దంతాలను తోముకుంటే అన్నిదంత సమస్యలు, చిగుళ్ళ బాధలు తొలగిపోతాయి.
- తులసి ఆకుల పొడి, శాండల్‌వుడ్ పౌడర్‌ను కలిపి నుదుటిపై రాస్తే తలనొప్పి తగ్గుతుంది.

